మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 203 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 22-10-2026 పేజీలు 15 వేల 5/-

సూపర్ ఎల్‌నినో వచ్చినా విద్యుత్ కొరత రావొద్దు

జెన్‌కో ప్లాంట్లలో రోజుకు 140 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయాలి

యాదాద్రి ప్లాంటులో 2 యూనిట్లకు కోల్ ఇండియా నుంచి బొగ్గు

సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, మీడియా టుడే

ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో వచ్చినా సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. వ్యవసాయ, గృహ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో రోజుకు 140 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్దేశించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిలు తదితర అంశాలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క గురువారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఈ నెల 16న ఒక్కరోజు జులో 118 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామని జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్ వివరించారు. దీన్ని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచాలని భట్టి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా బొగ్గు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వచ్చే నెల నుంచి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. యాదాద్రి విద్యుత్ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి.

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

సౌదీ ఆరామ్‌కో, విమానాశ్రయంపై హుతీల దాడులు.. ఓ భారతీయుడి మృతి


ఎర్ర సముద్రంలో 14 మంది భారతీయులున్న పడవపై సౌదీ దాడులు!

హోర్ముజ్‌లో 21 మంది భారతీయ సిబ్బంది ఉన్న చమురు ట్యాంకర్‌పైకి ఇరాన్ క్షిపణులు

ఇలా నౌకలను తరలించేందుకు ప్రయత్నిస్తే అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తాం: ఇరాన్

ఇరాన్‌పై భారీ దాడులకు అమెరికా, ఇజ్రాయెల్ యోచన!

ఇటు హోర్ముజ్‌లో, అటు ఎర్ర సముద్రంలో తీవ్ర ఆందోళనకర పరిస్థితులు



న్యూఢిల్లీ, అక్టోబరు 22: మీడియా టుడే

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ భేరి మోగుతోంది. చమురు ట్యాంకర్లు, నౌకలపై ఇరాన్ దాడులు చేస్తుండటం, ఇరాన్‌పై మరోసారి భారీ దాడికి దిగాలని అమెరికా, ఇజ్రాయెల్ యోచిస్తున్నట్టుగా వస్తున్న వార్తలతో ఒకవైపు.. సౌదీ ఆరామ్‌కోపై హుతీల దాడులు, సౌదీ, యెమెన్ దళాల దాడులతో మరోవైపు తీవ్ర ఆందోళనకర పరిస్థితి కనిపిస్తోంది. దీంతో చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ఒక్కో బ్యారెల్ ధర 112డాలర్లకు చేరింది. హోర్ముజ్‌లో, ఎర్ర సముద్రంలో, సౌదీలో జరిగిన దాడుల్లో పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది కూడా ప్రభావితం కావడంపైనా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆరామ్‌కో చమురు కేంద్రంపై దాడులు

సౌదీ అరేబియాలోని కీలకమైన ఆరామ్‌కో చమురు కేంద్రం, దమ్మామ్‌లోని కింగ్ ఫాహద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై హుతీలు గురువారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగారు. ఇరు ప్రాంతాల్లోనూ పేలుళ్లు సంభవించి, మంటలు చెలరేగాయి. దమ్మామ్ ఎయిర్‌పోర్టుపై జరిగిన దాడిలో ఒక భారతీయుడు సహా ఇద్దరు మృతిచెందారని, మరో ఇద్దరు భారతీయులు సహా 8మంది గాయపడ్డారని... ఆరామ్‌కో చమురు క్షేత్రంపై దాడిలో ఇంకో భారతీయుడు సహా పలువురు గాయపడ్డారని సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఎర్ర సముద్రంలో 14 మంది భారతీయులు ప్రయాణిస్తున్న పడవపై సౌదీ అరేబియా దాడి చేసిందని హుతీలు గురువారం ప్రకటించారు. జుఖర్ దీవి సమీపంలో భారతీయులున్న పడవపై సౌదీ దాడి చేసిందని, యెమెన్ నౌకాదళం వారందరినీ రక్షించిందని హుతీల ప్రతినిధి యహ్యా సరీ తెలిపారు. అయితే ఈ విషయాన్ని సౌదీగానీ, భారత్ గానీ ధ్రువీకరించలేదు. కాగా, సౌదీ దమ్మామ్ ఎయిర్‌పోర్టుపై హుతీల దాడులను భారత విదేశాంగ శాఖ ఖండించింది. పౌర, ఇంధన మౌలిక వసతులపై దాడులు సరికాదని పేర్కొంది.

'పవన్ రాజీనామా' అంటూ కలకలం!

ఓ వాట్సాప్ చానల్‌లో పోస్టుతో కలవరం

అదే సమయంలో సీఎంతో ఉపముఖ్యమంత్రి భేటీ

అమరావతి, అక్టోబరు 22 మీడియా టుడే

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజీనామా చేస్తున్నారన్న వదంతి గురువారం కలకలం రేపింది. పైగా ఆయన సీఎం చంద్రబాబును కలవడానికి ఉండవల్లి నివాసానికి వెళ్లడంతో దీనికి బలం చేకూరింది. దీంతో కూటమి వర్గాల్లో కలకలం రేగింది. అయితే ఇదంతా ఫేక్ సమాచారమని డిప్యూటీ సీఎం కార్యాలయం తేల్చేయడంతో అంతా సద్దుమణిగింది. వివరాల్లోకి వెళ్తే.. గురువారం ఉదయం ఓ ప్రైవేటు వ్యక్తి 'ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం' పేరిట నిర్వహిస్తున్న వాట్సాప్ చానల్‌లో 'డిప్యూటీ సీఎం రాజీనామా' అని పోస్టు పెట్టారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం రేగింది. ప్రస్తుతం స్థానిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కూటమి నేతల మధ్య అక్కడక్కడా సీట్లు సర్దుబాటులో కొన్ని సమస్యలు తలెత్తాయి. ఈ సమయంలో డిప్యూటీ సీఎం రాజీనామా అని సోషల్ మీడియాలో హడావుడి జరగడంతో.. ఇది నిజమేనా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు.. ఈ ఫేక్ వార్త హల్‌చల్ చేస్తున్న సమయంలోనే పవన్ కల్యాణ్ ఉండవల్లిలోని సీఎం నివాసానికి వెళ్లారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రమ్మనడంతో ఆయన అక్కడకు వెళ్లారు. అయితే భద్రత, భారీ కాన్వాయ్‌ను పక్కనపెట్టి సాదాసీదాగా బయల్దేరారు. అంతే.. వైసీపీకి చెందిన సోషల్ మీడియా హ్యాండ్లర్స్ పేట్రేగిపోయారు. రాజీనామా సమర్పించడానికే ఆయన భద్రతేమీ లేకుండా ఒకట్రెండు వాహనాలతోనే వెళ్లారని.. రాజీనామా సమర్పించి బయటకు రాబోతున్నారంటూ ఒకటే ఊదరగొట్టారు. కీలకమైన స్థానిక ఎన్నికల వేళ ఇదేమిటంటూ జనసేన, కూటమి వర్గాల్లో కలవరం రేగడంతో.. డిప్యూటీ సీఎం కార్యాలయం తక్షణమే స్పందించింది. రాజీనామా వదంతులు ఫేక్ అంటూ తీవ్రంగా ఖండించింది.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అలయ్ బలయ్

ప్రజలను ఏకం చేసేందుకు దోహదం.. దత్తాత్రేయకు లేఖలో ప్రధాని మోదీ.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వేడుక

'నిషా ముక్త్ భారత్, వికసిత్ భారత్' ఇతివృత్తంతో నిర్వహణ.. అతిథుల ప్రతిజ్ఞ

డ్రగ్స్ నియంత్రణ సమష్టి బాధ్యత: గవర్నర్

భారత్‌లోనే సెక్యులరిజం ఉంది: కిషన్ రెడ్డి

ఆత్మీయ అనుబంధాలు సమాజంలో ప్రతి ఒక్కరికీ కీలకం: వెంకయ్యనాయుడు

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి: పాన్నం

హైదరాబాద్, అక్టోబరు 22 : మీడియా టుడే

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయ దశమి పండుగ తర్వాత నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం ప్రజలను ఏకం చేస్తుందని, సమాజంలో ప్రేమానురాగాలు, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్‌పై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ఈ వేడుకల ద్వారా సజీవంగా ఉంచుతున్న దత్తాత్రేయ కృషి ప్రశంసనీయమన్నారు.ఈ మేరకు మోదీ.. దత్తాత్రేయకు ప్రత్యేకంగా లేఖ రాశారు. ఈ ఏడాది అలయ్ బలయ్ సమ్మేళనానికి 'నషా ముక్త్ భారత్.. వికసిత్ భారత్ 2047'అనే ఇతివృత్తాన్ని ఎంచుకోవడం జాతీయ సంకల్పాన్ని గుర్తుచేస్తోందని మోదీ పేర్కొన్నారు.

ఘనంగా రాచకొండ దసరా ఉత్సవాలు 2026

ఈ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు

శివన్నగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

మునుగోడు రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలి -ఈ.ఎల్.వి. భాస్కర్

రంగారెడ్డి జిల్లా జె నరేందర్. (మీడియా టుడే ప్రతినిధి)


ఘట్టుప్పల్, అక్టోబర్ 22: రాచకొండ దసరా ఉత్సవాలు –2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు.దసరా పండుగను పురస్కరిం చుకుని నిర్వహించిన ఈ ఉత్సవాలు సందడి, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా జరిగిన వేడుకలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మునుగోడు నియోజకవర్గ రైతుల సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే శివన్నగూడెం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ.ఎల్.వి. భాస్కర్ పేర్కొన్నారు. ఈ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల సందర్భంగా ఆయన శివన్నగూడెం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రాజెక్టు పూర్తితో రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు సంబంధిత అధికారులు, పాలకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.మునుగోడు ప్రాంత అభివృద్ధి వ్యవసాయ రంగం పురోగతితో ముడిపడి ఉందని, రైతులకు సమృద్ధిగా సాగునీరు అందుబాటులోకి వచ్చినప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శివన్నగూడెం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.

రైతులకు సాగునీరు అందితేనే గ్రామీణ ప్రాంతాల్లో నిజమైన అభివృద్ధి

మునుగోడు నియోజకవర్గంలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు సాగునీటి లభ్యత అత్యంత కీలకమని ఈ.ఎల్.వి. భాస్కర్ పేర్కొన్నారు. వర్షాలపై ఆధారపడే పరిస్థితులు తగ్గి, అవసరమైన సమయంలో నీరు అందుబాటులో ఉంటే రైతులు పంటల సాగును మెరుగుపరుచుకోవడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి, నీటి పంపిణీ వ్యవస్థల అభివృద్ధి, కాలువల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుకు సంబంధించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. మునుగోడు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే సాగునీటితో పాటు తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని పేర్కొన్నారు.

దసరా ఉత్సవాల వేదికగా ప్రజా సమస్యలపై ప్రస్తావన

ఈ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాలు పండుగ వాతావరణంలో సాగాయి. ఈ సందర్భంగా దసరా పండుగ



ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక బాధ్యత మరింత పెంపొందాలని ఈ.ఎల్.వి. భాస్కర్ ఆకాంక్షించారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సమాజంలోని ప్రజలను ఒకచోట చేర్చి, వారి సమస్యలు, అవసరాలు, ప్రాంత అభివృద్ధిపై చర్చించేందుకు వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

మునుగోడు అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఈ.ఎల్.వి. భాస్కర్ కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతర కృషి చేసినప్పుడే అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు చేరుతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణించి, రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మునుగోడు ప్రాంత రైతుల ఆశలు నెరవేరి, గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించే దిశగా సంబంధిత వర్గాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి, రైతుల సంక్షేమం, మునుగోడు సమగ్ర అభివృద్ధి అంశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

భూభారతి రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

వందేళ్ల తర్వాత ఆధునిక సాంకేతికతతో డిజిటల్,సర్వే,హుజూరాబాద్ మండలంలో

రెండవ గ్రామసభ,రైతులందరికీ ప్రత్యేక భూధార్ కార్డు, ఎల్‌పీఎం మ్యాప్‌లు

సహకరించాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు పిలుపు.



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

హుజురాబాద్,నియోజకవర్గం లోని హుజూరాబాద్ వందేళ్ల నాటి నిజాం కాలపు రికార్డులు శిథిలావస్థకు చేరినందున, రైతులకు పక్కా భూ యాజమాన్య హక్కులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి డిజిటల్ రీసర్వేతో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం లభిస్తుందని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కరీంనగర్ జిల్లా సహాయ సంచాలకులు (ఏడీ) కిషన్ రావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పెరుమాండ్ల హైమావతి-భిక్షపతి అధ్యక్షతన గురువారం భూభారతి రీసర్వేపై రైతులకు విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీ కిషన్ రావు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తొలి విడతగా 70 గ్రామాలను నోటిఫై చేయగా, హుజూరాబాద్ మండలంలో ఇది రెండవ గ్రామసభ అని తెలిపారు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో ఇప్పటికే విజయవంతంగా సర్వే పూర్తయిందని వెల్లడించారు. 1920 నాటి సర్వే అండ్ బౌండరీస్ చట్టం ప్రకారం తయారైన నక్షాలు, సేత్వార్లు, టిప్పన్లు ప్రస్తుతం చిరిగిపోయే స్థితిలో ఉన్నందున క్షేత్రస్థాయిలో విస్తీర్ణాల తేడాలు వస్తున్నాయన్నారు. ఈ సమస్యలను అధిగమించడానికి సరికొత్త రోవర్ సాంకేతిక పరిజ్ఞానంతో అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు.కాట్రపల్లి పరిధిలో 1,283 ఎకరాల 8 గుంటల విస్తీర్ణంలో 337 సర్వే నంబర్లు, 845 ఖాతాలు ఉన్నాయని, రీసర్వే పూర్తయ్యేసరికి సుమారు వెయ్యి వరకు కొత్త సర్వే నంబర్లుగా మారే అవకాశం ఉందని తెలిపారు. తొలుత గ్రామ శివారు హద్దులు, ఆ తర్వాత 17 ప్రభుత్వ భూములకు సంబంధించిన 124 ఎకరాల 9 గుంటలు, మూడు శిఖం భూములకు చెందిన 25 ఎకరాల 24 గుంటలు, ఏడు ఎకరాల 13 గుంటల గ్రామకంఠం (ఆబాదీ) భూములను సర్వే చేస్తామని చెప్పారు. అనంతరం పట్టా భూముల కొలతలు చేపడతామని వెల్లడించారు. ఒక్కో యంత్రం ద్వారా రోజుకు 25 నుంచి 30 ఎకరాల చొప్పున కొలుస్తారని, క్షేత్రస్థాయి పరిశీలన సమయంలో రైతులు తమ సరిహద్దుల వద్ద పక్క రైతులతో కలిసి హాజరై సరిహద్దులు చూపించాలని కోరారు.సర్వే పూర్తయిన తర్వాత ప్రతి రైతుకు భూధార్ కార్డుతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన ల్యాండ్ పార్సెల్ మ్యాప్ (ఎల్‌పీఎం) జారీ చేస్తారని తెలిపారు. ఆధార్ తరహాలోనే భూధార్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలు, ఎరువులు, విత్తనాలు పొందడం సులభతరమవుతుందని, ఇతరులు కబ్జా చేయడానికి ఆస్కారం ఉండదని వివరించారు. క్షేత్రస్థాయి కొలతల్లో తేడాలు ఉంటే 9(2) నోటీసుల ద్వారా రైతులకు తెలియజేస్తామని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అప్పీల్ చేసుకోవడానికి 60 రోజుల గడువు ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, అనుభవ వివరాలు, ఫోన్ నంబర్లను అధికారులకు సమర్పించి సహకరించాలనికోరారు .కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటరత్నం, మండల సర్వేయర్ వంశీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) లక్ష్మారెడ్డి, జీపీవో, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లి లో వైభవంగా దుర్గామాత ఊరేగింపు నిమజ్జనం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

సైదాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగాదుర్గామాత విగ్రహాల ఊరేగింపులు మరియు నిమజ్జన కార్యక్రమాలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పు వాయిదాలు, భక్తుల జై దుర్గామాత నినాదాల నడుమ శోభాయాత్రలు కొనసాగాయి.దుర్గామాత ఊరేగింపులు ప్రసంగాజరిగాయి.నిమజ్జనంప్రత్యేక పూజల అనంతరం భక్తులు అమ్మవారి విగ్రహాలను పవిత్ర నదులు లేదా స్థానిక నీటి వనరుల వద్ద భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఊరేగింపుల్లో మహిళలు కోలాటాలు ఆడగా, మంగళ వాయిదాలు మరియు భక్తి పాటలతో పండుగ వాతావరణం నెలకొంది.

కేంద్ర ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి -గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలి



వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 22

జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గురువారం వనపర్తి మండలం నాచహల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వివిధ ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక భద్రతను పొందేందుకు ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని తెలిపారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా సంవత్సరానికి కేవలం రూ. 20 ప్రీమియం చెల్లించి రూ. 2 లక్షల ప్రమాద బీమా రక్షణ పొందవచ్చని కలెక్టర్ వివరించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా సంవత్సరానికి రూ. 436 ప్రీమియం చెల్లించి, బీమా నిబంధనలకు అనుగుణంగా మరణించిన సందర్భంలో రూ. 2 లక్షల బీమా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అటల్ పెన్షన్ యోజన పథకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా క్రమం తప్పకుండా పొదుపు చేస్తూ, వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత పొందవచ్చని వివరించారు. ఈ మూడు పథకాలు ప్రజల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఈ పథకాలలో చేరని వారు వెంటనే సమీప బ్యాంకు అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకులు అందించే వివిధ సేవలపై అవగాహన పెంచుకోవడంతో పాటు, పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ప్రజలకు వివిధ బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ బీమా పథకాలు, పెన్షన్ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ఏజీఎం ప్రదీప్ చంద్ర, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఎల్డీఎం శివకుమార్, డి ఎల్ పి ఓ రఘునాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, సంబంధిత అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు శుభవార్త.. నిధులు మంజూరు!

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

హుజురాబాద్,నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు పథకం కింద పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉండగా, నా సుదీర్ఘ పోరాటం ఫలితంగా నేడు విడుదలకు మంజూరు లభించింది.కాబట్టి రెండో విడత దళిత బంధు పథకం కింద ఎవరికైతే ఇంకా డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయో, వారందరూ మీ మండలవీ=నా, హుజురాబాద్ఆర్డీఓనికలిసిసంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తద్వారా మీ పెండింగ్ సమస్య పరిష్కారమై, మీకు రావాల్సిన లబ్ధి అందేలా చర్యలు తీసుకునేందుకు అవకాశంఉంటుంది ఎవరికైనా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి నన్ను సంప్రదించవచ్చు. మీ సమస్యల పరిష్కారం కోసం నేను అందుబాటులో ఉంటాను.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి-పండుగ సాయన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 22

వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ పండుగ సాయన్న జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి, ప్రజల మన్ననలు పొందిన మహనీయుడు పండుగ సాయన్న అని పేర్కొన్నారు. ధైర్యసాహసాలకు, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతకు ఆయన జీవితం నిదర్శనమని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, ఐకమత్యం, ప్రజాసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న జీవిత చరిత్రపై కళాకారుడు రాజా రామ్ ప్రకాష్ పాడిన పాట అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సి పాలిటీ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వివిధ



శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్.



నిర్మల్ కలెక్టరేట్ : మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 22, 2026

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం బహుజన సంక్షేమ పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. ముందుగా అధికారులు, ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బహుజనుల అణిచివేతపై ఆనాటి కాలంలో దొరలు, భూస్వాములు, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న గొప్ప పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తొలిసారిగా పండుగ సాయన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేషాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లలో, ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని కొనియాడారు. తెలంగాణ రాబిన్ హుడ్ గా సుపరిచితుడైన సాయన్న ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశముఖ్‌లు, అధికారులు, సంపన్నుల ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టాడని తెలిపారు. నాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని వివరించారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జయంతి వేడుకలలో బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, కార్మిక శాఖ అధికారి రాజలింగం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్కంపల్లి గ్రామ సభకు హాజరైన జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి : సి. శ్రీనివాస్



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 22

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం అక్కంపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి హాజరై, ఎల్‌నినో ప్రభావాల వల్ల ప్రజల దైనందిన జీవనంపై, వ్యవసాయ రంగంపై పంటల సాగు విధానాలపై కలిగే ప్రభావాలను గ్రామస్థులకు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులు, వర్షపాతం తగ్గే అవకాశాలు, పంటలకు కలిగే నష్టాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తక్కువ నీటిని వినియోగించే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామసభలో రైతులు చురుకుగా పాల్గొని, తక్కువ నీటితో సాగు చేయగల పంటల గురించి తమ అభిప్రాయాలను, సూచనలను తెలియజేశారు. దీంతో సమావేశం పరస్పర చర్చలతో ఆసక్తికరంగా సాగింది. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడే వీబీ-జీ రామ్ జీ (ఎడీ-+ =ూవీ +) పథకం గురించి గ్రామస్థులకు వివరించారు. ఈ పథకం ద్వారా గ్రామంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సోక్ పిట్స్ (నీటి ఇంకుడు గుంతలు) నిర్మించడం వంటి పనులను చేపట్టడం వల్ల వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టుకోవచ్చని, భూగర్భ జలాల పెంపునకు తోడ్పడటంతో పాటు గ్రామస్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ, వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి (ూజుూ) స్వప్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి, గ్రామ రైతులు మరియు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టడం, నీటి వనరులను సంరక్షించడం, గ్రామీణ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయ నష్టాలను తగ్గించుకొని గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యమని వారన్నారు.

మోకిడి రాజయ్యకు మాజీ ఎమ్మెల్యే వొడితలసతీష్‌కుమార్ నివాళి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22



సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ మోకిడి రాజయ్య పార్థివదేహానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్మెల రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్‌గౌడ్, గర్రెపల్లి సర్పంచ్ మాచమల్ల శ్రీకాంత్, ఉపసర్పంచ్ కొడగాని వీరేశం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోకిడి తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బిల్లా వెంకట్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా ములుగు అక్టోబర్22(మీడియా టుడే)

నూతనంగా నిర్మిస్తున్న మోడల్ బస్‌స్టాండ్ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని మోడల్ బస్‌స్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఫ్లోరింగ్, నిర్మాణ పనులతో పాటు ఇతర పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంలో బస్‌స్టాండ్ కీలకమని తెలిపారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. పనుల వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిగిలిన పనులను సమన్వయంతో పూర్తి చేసి, బస్‌స్టాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి,పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపిన సర్పంచ్ మందుల నాగయ్య

కోదాడ ,అక్టోబర్ 22 (మీడియా టుడే): -



గుడిబండ గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రకృతి వనంలో పెంచుతున్న మొక్కలకు, రోడ్ల వెంబడి నాటిన మొక్కలకు గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య నీరు పోశారు.ప్రకృతి వనం సిబ్బందితో కలిసి మొక్కలకు నీరు పోసిన సర్పంచ్, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొక్కలను నాటడమే కాకుండా అవి ఆరోగ్యంగా పెరిగేలా నిరంతరం సంరక్షించాలని సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, ప్రకృతి వనం సిబ్బంది పాల్గొన్నారు.వార్తను మరింత సంక్షిప్తంగా రూపొందించండిపాత్రికేయ శైలిని మరింత పదునుపెట్టండిసర్పంచ్ పిలుపును స్పష్టంగా చూపించండి.

మాదక ద్రవ్యాలపై యుద్ధం

డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరణ



కోదాడ, అక్టోబర్ 22 (మీడియా టుడే)–:

మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కోదాడకు చెందిన బచ్చలకూర సురేష్ రూపొందించిన 'మాదక ద్రవ్యాలపై యుద్ధం' డాక్యుమెంటరీ, పోస్టర్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఆవిష్కరించారు.సురేష్ స్వయంగా రచించిన ఈ డాక్యుమెంటరీ ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ సురేష్‌ను శాలువాతో సన్మానించి, ఆయన చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లె విద్యాసాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



మీడియా టుడే షాద్‌నగర్ అక్టోబర్ 22:

నిరుపేదల పెన్నిధిగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం నందిగామలో ఘనంగా నిర్వహించారు. నందిగామ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకం రాజు ముదిరాజ్, నందిగామ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డమీది యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి, మహాత్మా గాంధీ చౌక్ వద్ద పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ మాట్లాడుతూ, పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సమాజం కోసం పోరాడిన మహనీయుల జీవితాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సి. నర్సింలు, నందిగామ సింగిల్ విండో చైర్మన్ చంద్రపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ కుందారం వెంకట్ రెడ్డి, మేకగూడ నర్సింలు, గడ్డమీది మల్లేష్ ముదిరాజ్, మోడుసు నరసింహులు, పిట్టల రాములు, రమేష్, ఈ. పాండు, గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో ఘనంగా ముదిరాజుల ఆరాధ్య వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు



పర్వతగిరి, అక్టోబర్ 22:, మీడియా టుడే

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందిన ప్రజావీరుడు, ముదిరాజుల ఆరాధ్య వీరుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావుల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. నిజాం పాలన కాలంలో దొరలు, దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ప్రజావీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలిచి, సంపన్నుల నుంచి సంపదను తీసుకొని పేదలకు పంచిన ధీరుడిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం పండుగ సాయన్న చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పాల్గొన్న నాయకులు..ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రావుల రాజు, ఉపాధ్యక్షులు అల్లాడి ఎల్లస్వామి, ధోని దేవేందర్, టౌన్ అధ్యక్షుడు నిరటి వెంకన్న ముదిరాజ్, ఏఎంసీ జిల్లా డైరెక్టర్ గొడుగు భిక్షపతి ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్, మండల కార్యదర్శి గుర్రం యాదగిరి, పులుగుజ్జు రాజు, టౌన్ ఉపాధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, యువజన కార్యదర్శి నిరటి రమేష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సాగు భూమి సంరక్షణతో పాటు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు రైతులు సిద్ధంగా ఉండాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట అక్టోబర్ 22, మీడియా టుడే.

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యత తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. గురువారం వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగు భూముల సంరక్షణ, భూసారాన్ని పెంపొందించడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగి నీటి వనరులపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. వాగులు, చెరువులు, చెక్‌డ్యామ్‌లు, బావులు, బోర్లలో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు, బీఆర్ఎస్ అభివృద్ధిపై ప్రజలకు వాస్తవాలు వివరించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 22 (మీడియా టుడే):

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం తన క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి సోషల్ మీడియా వారియర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని సూచించారు. ఓటరు నమోదుపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారని, తాగునీటి కొరతతో ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యుత్ సమస్యలు కూడా ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయడంలో సోషల్ మీడియా వారియర్స్ కీలక పాత్ర పోషించాలని మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని సూచించారు.

చదువుతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

డీఎస్పీగా విజయం సాధించిన ఆంజనేయులును ఘనంగా

సన్మానించిన జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 22 (మీడియా టుడే):

డీఎస్పీ పోస్టుకు ఎంపికైన ఆంజనేయులును జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల, కృషి, నిరంతర సాధనకు చదువు తోడైతే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు. ఆంజనేయులు సాధించిన విజయం ఎంతోమంది నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నా, లక్ష్యంపై స్పష్టత, కష్టపడే తత్వం, ఆత్మవిశ్వాసం ఉంటే అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. ఆంజనేయులు ఈ స్థాయికి చేరుకోవడంలో అక్క, బావ అందించిన సహకారం, ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఒక వ్యక్తి విజయం వెనుక కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, త్యాగం, అండదండలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చిన్నతనంలోనే ఆంజనేయులు అమ్మ క్యాన్సర్ వ్యాధి తో చనిపోవడం తో చదువుకు మద్దతుగా నిలిచి, లక్ష్య సాధనకు తోడ్పడిన అక్క, బావలను ప్రత్యేకంగా అభినందించారు. నేటి యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. చదువు కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా, జీవితంలో గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సమాజంలో ఉన్నత స్థానాన్ని అందించే సాధనమని తెలిపారు.



ఆంజనేయులు భవిష్యత్తులో పోలీస్ శాఖలో ప్రజలకు సేవలందిస్తూ, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ రషీద్, ప్రశాంత్, పరమేష్, రమేష్ లు పాల్గొని ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహణ

నిజామాబాదు అక్టోబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి):

నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆదేశాల మేరకు తేది 22-10-2026 నాడు ఉదయం 11:00 గం॥ల సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు వేడుకలు అదనపు డి.సి.పి (అడ్మిన్) శుభం ప్రకాష్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలనలో దేశ్ ముఖ్ లు , దొరలు , భూస్వాముల అణచివేతతో పేద ప్రజలు అల్లాడిపోతున్న



కాలంలో పుట్టిన పండుగ సాయన్న ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎదిరించే తెగువ ఉన్న నిజమైన ప్రజానాయకుడు అణగారిన వారికి ఆకలి తీర్చడమే ఆయన చేసిన అసలు సిసలైనటువంటి విప్లవం. ఆయన వీరత్వాన్ని పేదల పట్ల ఆయన చూపిన ప్రేమను నాటి జానపద కళాకారులు 12 మెట్ల కిన్నెర ద్వారా విరోచితంగా గానం చేస్తూ నేటికీ నేటి తరాలకు అందిస్తున్నారు. పండుగ సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసము అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎ.ఓ శ్రీమతి ఆసియా భేగం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ మల్లేష్ , ఆఫీస్ సూపరింటెండెంటులు శ్రీ శంకర్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ శ్రీ ధరణి , పోలీస్ కార్యాలయం సిబ్బంది , సి.సి.ఆర్.బి సిబ్బంది , సి.ఎస్.బి సిబ్బంది , ఐ.టి కోర్ సిబ్బంది , పోలీస్ కంట్రోల్ రూశీ సిబ్బంది , సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది తదితరులు హాజరైనారు.

అమీన్‌పూర్‌లో ప్రభుత్వ, సీలింగ్ భూములపై అక్రమ నిర్మాణాలు, రిజిస్ట్రేషన్ల ఆరోపణలు

- సమగ్ర దర్యాప్తు జరపాలి - కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు - పోలీస్ కమిషనర్‌కు ఆధారాలతో వినతి --- విచారణకు అమీన్‌పూర్ పోలీసుల నోటీసు

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ, సర్వే, మున్సిపల్, హెచ్ఎండీఏ, రిజిస్ట్రేషన్ శాఖల బాధ్యతను నిర్ధారించాలి: అడ్వకేట్ వి. రవికృష్ణ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 22:

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 1035, 1036, 1042, 1043, 1044 మరియు వాటికి అనుబంధంగా ఉన్న భూముల్లో ప్రభుత్వ, సీలింగ్, అసైన్డ్ భూముల స్థితిగతులు, లేఅవుట్లు, నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్లు, భూముల విక్రయాలపై నెలకొన్న తీవ్ర అనుమానాలను నివృత్తి చేసేందుకు సమగ్ర దర్యాప్తు జరపాలని అడ్వకేట్, సామాజిక కార్యకర్త వి. రవికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశంపై హైకోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ రికార్డులు, ఇనాం/ఓఆర్‌సీ పత్రాలు, సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలతో కూడిన సమగ్ర ఫిర్యాదును 2026 ఆగస్టు 21న సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మరియు సంబంధిత శాఖల అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.అదే అంశంపై సంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో 2026 ఆగస్టు 24న ఐూూచీ+24082600124 నంబర్‌తో ఫిర్యాదు నమోదైందని, దానిని పరిష్కారం కోసం సంగారెడ్డి సెక్షన్--ఈకి పంపినట్లు ప్రభుత్వ అధికారిక రసీదులో పేర్కొన్నారని వెల్లడించారు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి ఫిర్యాదు సంబంధిత పోలీసు అధికారులకు పంపబడిన అనంతరం, 900/ణజూ-ఌ/ూ4--ఓ/జఎఏ/2026, తేదీ 21.09.2026 రిఫరెన్స్‌తో విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ 11.10.2026న దీచీూూ సెక్షన్ 94 కింద నోటీసు జారీ చేసి, సంబంధిత పత్రాలతో విచారణకు హాజరుకావాలని కోరినట్లు వెల్లడించారు.ఈ నోటీసు జారీ కావడం ఫిర్యాదుపై విచారణకు సంబంధించిన చర్య మాత్రమేనని, ఆరోపణలు రుజువైనట్లు భావించరాదని స్పష్టం చేశారు.హైకోర్టు ఉత్తర్వులు, భూ రికార్డుల మధ్య వ్యత్యాసాలపై స్పష్టత అవసరంనారాయణరావు లేఅవుట్‌కు సంబంధించిన 21.02.2014 హైకోర్టు ఉమ్మడి ఉత్తర్వులు, 1999 నాటి ఇనాం/ఓఆర్‌సీ పత్రాలు, సర్వే నంబర్లు 1042, 1043, 1044లకు సంబంధించిన సీలింగ్ భూముల రికార్డులను పరస్పరం పరిశీలించి, ప్రతి భూభాగం యొక్క వాస్తవ యాజమాన్యం, చట్టబద్ధ వర్గీకరణ, హద్దులు, స్వాధీనం వివరాలను నిర్ధారించాలని కోరారు.ముఖ్యంగా ఒక సర్వే నంబర్‌లో ఉన్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో చూపించిన స్థలం, వాస్తవంగా మరో సర్వే నంబర్ పరిధిలో ఉందనే వివాదాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, ప్రతి ప్లాట్‌ను ప్రభుత్వ సర్వే రికార్డులతో సరిపోల్చి క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.రూ 1.50 కోట్ల నుంచి రూ 2 కోట్ల వరకు ఇళ్ల విక్రయాలపై ఆందోళనవివాదాస్పద భూముల పరిధిలో కొత్త లేఅవుట్లు, జీ ప్లస్ 1 నిర్మాణాలు చేపట్టి, కొన్ని ఇళ్లను సుమారు రూ 1.50 కోట్ల నుంచి రూ 2 కోట్ల వరకు విక్రయిస్తున్నారనే సమాచారం ఆందోళన కలిగిస్తోందన్నారు.భూముల చట్టబద్ధ స్థితి నిర్ధారణ కాకముందే అమాయక కొనుగోలుదారులు జీవితకాల పొదుపులను పెట్టుబడిగా పెట్టి నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.హౌస్ నంబర్, ఆస్తిపన్ను అసెస్‌మెంట్, భవన నిర్మాణ అనుమతి లేదా రిజిస్ట్రేషన్ జరిగినంత మాత్రాన వివాదాస్పద భూమిపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కు నిర్ధారణ అయినట్లు కాదని పేర్కొన్నారు.అనుమతులు ఇవ్వడమేనా? క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎవరి బాధ్యత?రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండీఏ, టౌన్ ప్లానింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు.భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారులు, అనుమతి పొందిన అదే సర్వే నంబర్‌లో, అదే స్థలంలో, మంజూరైన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరుగుతోందో లేదో ఎందుకు నిర్ధారించకూడదు?ప్రభుత్వ భూమి లేదా సీలింగ్ భూమి అనే వివాదం ఉన్నప్పుడు సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండా అనుమతులు, హౌస్ నంబర్లు, రిజిస్ట్రేషన్లు ఎలా కొనసాగుతున్నాయో పరిశీలించాలని డిమాండ్ చేశారు.నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే కేవలం నిర్మాణదారులపైనే కాకుండా, ఉద్దేశపూర్వకంగా సహకరించిన లేదా విధి నిర్వహణలో చట్టవిరుద్ధంగా వ్యవహరించిన అధికారుల బాధ్యతను కూడా చట్టప్రకారం నిర్ధారించాలని కోరారు.ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు(1): సంబంధిత సర్వే నంబర్లపై రెవెన్యూ, సర్వే, మున్సిపల్, హెచ్ఎండీఏ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖలతో సంయుక్త క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలి.(2): అసలు ఇనాం/ఓఆర్‌సీ, సీలింగ్, సెత్వార్, పహాణీ, టిప్పన్, ఎఫ్ఎంబీ, లేఅవుట్, నిర్మాణ అనుమతుల రికార్డులను పరిశీలించాలి.(3): 2015 నుంచి జరిగిన జీపీఏలు, విక్రయ దస్తావేజులు, డెవలప్‌మెంట్ ఒప్పందాలు, తదుపరి రిజిస్ట్రేషన్లను పరిశీలించాలి.4): నకిలీ పత్రాలు, తప్పుడు సర్వే వివరాలు, మోసం లేదా ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు జరిగినట్లు ఆధారాలు లభిస్తే సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేయాలి.(5): అవసరమైతే ఆర్థిక లావాదేవీలపై సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ ద్వారా విచారణ జరిపించాలి.(6): చట్టవిరుద్ధ నిర్మాణాలు, తదుపరి విక్రయాలు, మూడవ పక్ష హక్కుల సృష్టిని చట్టప్రకారం నిరోధించి అమాయక కొనుగోలుదారులను రక్షించాలి.(7): ప్రజావాణి ఫిర్యాదుతో పాటు పోలీసు విచారణపై సర్వే నంబర్లవారీగా చర్యల నివేదిక అందించాలి.పబల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేలి"ప్రభుత్వ భూములను కాపాడటానికి అనేక శాఖలు, చట్టాలు, పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నప్పటికీ, అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలు, విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఎందుకు వస్తున్నాయి? అనుమతులు ఇచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో వాటి అమలును ఎవరు పరిశీలిస్తున్నారు? చివరికి కోట్ల రూపాయలు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేసిన సామాన్యుడు నష్టపోతే బాధ్యత ఎవరిది?" అని రవికృష్ణ ప్రశ్నించారు.ఈ వ్యవహారంలో ఏ వ్యక్తినీ ముందుగానే దోషిగా ప్రకటించడం తమ ఉద్దేశం కాదని, ప్రభుత్వ రికార్డులు, భూముల వాస్తవ స్థితి, రిజిస్ట్రేషన్ లావాదేవీలు, నిర్మాణ అనుమతులపై స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.వి. రవికృష్ణఅడ్వకేట్ ఉ సామాజిక కార్యకర్తఅమీన్‌పూర్, సంగారెడ్డి జిల్లా

అడెల్లి జాతర పోస్టర్ల వివాదంపై స్పందించిన ఈవో!

సారంగాపూర్, అక్టోబర్ 22 మీడియా టుడే

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ జాతర పోస్టర్లలో '2024' అని ముద్రణ పొరపాటు జరగడం నిజమేనని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.భూమయ్య స్పష్టం చేశారు.



'మీడియా టుడే'లో వచ్చిన కథనానికి ఆయన స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతర ప్రారంభానికి తగినంత సమయం లేకపోవడం వల్ల, ప్రచారంలో ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తొందరపాటులో ఈ పొరపాటు దొర్లిందని తెలిపారు. అయితే, ఈ తప్పును వెంటనే గుర్తించి సరిదిద్దే ప్రయత్నం చేశామని, భక్తులు మరియు స్థానికులు ఈ విషయాన్ని గమనించి ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.భవిష్యత్తులో ఆలయ కార్యక్రమాలకు సంబంధించి ఇటువంటి ముద్రణ పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారు.

ఘనంగాపండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

మొదటిసారిగా అధికారికంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగాయి

వారు పదమూడో ఏటనే పెత్తందారి వ్యవస్థపై పోరాడిన వీరుడు -ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుఆకుల సుభాష్ ముదిరాజ్ జోరుక సదయ్య ముదిరాజ్

భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 22

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ముదిరాజ్ మహాసభ సంగాల ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174 వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయడం జరిగిందని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష ముదిరాజ్ తెలిపారు మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పండుగ సాయన్న గురించి మాట్లాడుతూ వారు 18 52 సంవత్సరంలో మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం గ్రామం మెలుగోరిపల్లి లో పండుగ సాయమ్మ అనంతయ్య ముదిరాజ్ లకు జన్మించడం జరిగింది వారు 13వ ఏటనే పెత్తందారి వ్యవస్థ పై బలహీనవర్గాలలో వారు చేస్తున్న అక్రమాలపై తిరుగుబాటుతనాన్ని తన చిన్న వయసులోనే ఎంచుకొని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బలహీన వర్గాలకు తోడుగా1865-1900సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేశాడని ప్రజల్లో వారికి వస్తున్న పేరును చూసి ఓవలేక తన 40వ యేట వందల మంది రజాకార్లు చుట్టుముట్టి పండుగ సాయన్నను హతమార్చారని వారు చెప్పడం జరిగింది ఇలాంటి మహానాయకుని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జయంతి వర్ధంతి వేడుకలను చేయడం చాలా గొప్ప విషయం అని దీనితోపాటు డిసెంబర్ 10 పండుగ సాయన్న వర్ధంతి నాటి వరకు వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోవడం జరిగింది. దీనికి సుముఖంగా జాయింట్ కలెక్టర్ స్పందించడం జరిగిందని వారన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మత్స్య



పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మలహరి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ మార్కెట్ కమిటీ సభ్యులు జంగేటి సుధాకర్ ముదిరాజ్ ముదిరాజ్ మచ్చ ఆర్సిరామిక సహకార సంఘాల జిల్లా కన్వీనర్ చిలుకల పాణి ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ ముదిరాజ్ గణపురం మండలం అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ నాయకులు ఆకుల రవీందర్ ముదిరాజ్ కుంట్ల ఉప్పలయ్య ముదిరాజ్ బండి ప్రభాకర్ వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది అన్నారు

ఎల్‌నినో నేపథ్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి

విద్యుత్, తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

యాసంగిలో వరి సాగు చేపట్టకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన

అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాదు అక్టోబర్ 22(మీడియా టుడే ప్రతినిధి):

ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్ అవసరాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు బదులుగా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల విషయమై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం అంతకంతకు తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా, రానున్న పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాసంగిలో వరి సాగుకు నీటి సరఫరా అందుబాటులో ఉండే అవకాశం లేనందున వరి సాగు చేయవద్దని గ్రామగ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. తక్కువ నీటితో, స్వల్ప వ్యవధిలో దిగుబడులు అందించే ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా వరి విత్తుకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే వారికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. రానున్న ఎనిమిది నుండి పది నెలలకు సంబంధించి గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలు, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ పనులపై ముందస్తు అంచనాలు రూపొందించాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో



విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు జిల్లాలో ఎక్కడ కూడా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తూ, నీటి సరఫరా వ్యవస్థలు సక్రమంగా పని చేసేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-వెట్టి చాకిరి నిర్మూలనపై వాల్ పోస్టర్ ఆవిష్కరణ

-ఖమ్మం కలెక్టరేట్ నందు అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన కల్పించే ప్రచార రథం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

సమాజంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో అజిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూవెట్టి చాకిరి అనేది మానవ హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే అమానవీయ విధానమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బలవంతంగా పనులు చేయించడం, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా పనిచేయించుకోవడం వంటి అన్యాయాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలనకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికరంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, సమాజంలో వెట్టి చాకిరికి తావులేకుండా, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎం. కోటేశ్వరులు, జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ పి. కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారి ఓ. రమేష్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భాస్కర్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, ఎఐడి ఎన్జీఓ శ్రీనివాస్, గజ్వేల్ కళాబృందానికి చెందిన వంశీ, రాధా, ప్రతాప్, వేణు, లత, సునీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సవాల్ స్వీకరించిన నిరంజన్ రెడ్డి.. తుండు కట్ట తొలగిస్తే గ్రావిటీ ద్వారా రిజర్వాయర్లకు నీళ్లు!

చేతకాకపోతే జీఓ ఇవ్వండి.. దగ్గరుండి పని చేయించి చూపిస్తాం

మంత్రి కృష్ణారావుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సూటి సవాల్

వనపర్తి సవాల్ స్వీకరించిన నిరంజన్ రెడ్డి.. తుండు కట్ట తొలగిస్తే గ్రావిటీ ద్వారా రిజర్వాయర్లకు నీళ్లు!

చేతకాకపోతే జీఓ ఇవ్వండి.. దగ్గరుండి పని చేయించి చూపిస్తాం

మంత్రి కృష్ణారావుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సూటి సవాల్

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
సి రమేష్ రెడ్డి అక్టోబర్ 22

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించే విషయంలో మంత్రి కృష్ణారావు విసిరిన సవాల్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వీకరించారు. నార్లపూర్ రిజర్వాయర్ నుంచి నీటిని దిగువ రిజర్వాయర్లకు తరలించే మార్గాన్ని పరిశీలించిన ఆయన, కుడికిళ్ల సమీపంలోని తుండు కట్టను తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని తరలించే అవకాశం ఉందని ప్రభుత్వానికి సూచించారు.మాజీ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డితో కలిసి తుండు కట్టను పరిశీలించిన నిరంజన్‌రెడ్డి, ప్రస్తుతం నడుస్తున్న రెండు పంపుల సామర్థ్యానికి అనుగుణంగా కట్టలో కొంత భాగాన్ని తొలగిస్తే నీటి ప్రవాహానికి మార్గంసుగమమవుతుందనిో ఎర్కొన్నారు. రైతుల ప్రయోజనాలనుదృష్టిలోఉంచుకొని ప్రభుత్వం తక్షణమేచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.జీఓ ఇచ్చి నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టు ఇవ్వండి.తుండు కట్ట తొలగింపుపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే జీఓ జారీచేసినామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టు ఇవ్వాలని నిరంజన్‌రెడ్డి సూచించారు. తాము దగ్గరుండి పనులు చేయించి, నార్లపూర్ నుంచి నీటిని తరలించి రిజర్వాయర్లను నింపి చూపిస్తామని సవాల్ విసిరారు.మూడేళ్లుగా రైతులకు నీళ్లివ్వడంలో నిర్లక్ష్యంపాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మూడేళ్లుగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని నిరంజన్‌రెడ్డి విమర్శించారుపాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించే విషయంలో మంత్రి కృష్ణారావు విసిరిన సవాల్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వీకరించారు. నార్లపూర్ రిజర్వాయర్ నుంచి నీటిని దిగువ రిజర్వాయర్లకు తరలించే మార్గాన్ని పరిశీలించిన ఆయన, కుడికిళ్ల సమీపంలోని తుండు కట్టను తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని తరలించే అవకాశం ఉందని ప్రభుత్వానికి సూచించారు.మాజీ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డితో కలిసి తుండు కట్టను పరిశీలించిన నిరంజన్‌రెడ్డి, ప్రస్తుతం నడుస్తున్న రెండు పంపుల సామర్థ్యానికి అనుగుణంగా కట్టలో కొంత భాగాన్ని తొలగిస్తే నీటి ప్రవాహానికి మార్గంసుగమ మవుతుందనిపేర్కొన్నారు.రైతులప్రయోజనాలను దృష్టిలోఉంచుకొని ప్రభుత్వం తక్షణమేచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.జీఓ ఇచ్చి నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టు ఇవ్వాలని నిరంజన్‌రెడ్డి సూచించారు. తాము దగ్గరుండి పనులు చేయించి, నార్లపూర్ నుంచి నీటిని తరలించి రిజర్వాయర్లను నింపి చూపిస్తామని సవాల్ విసిరారు.



మూడేళ్లుగా రైతులకు నీళ్లివ్వడంలో నిర్లక్ష్యం:

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మూడేళ్లుగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని నిరంజన్‌రెడ్డి విమర్శించారు.

బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

-నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

-విలేకరుల సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాదిల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గవర్నర్ కోటాలో డాక్టర్ లోకేష్ యాదవ్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ , ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం నాయకుడు నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడిన లోకేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ బిడ్డ జంపాల రాజేష్ లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ, మంత్రి పదవి కూడా ఒక్క బీసీకి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా శాతం ఎక్కువగా ఉన్నా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కరువైందని పేర్కొన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు న్యాయం చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వీరబాబు, పగడాల హనుమంతరావు, రాగం కోటి, నాగరాజు, వినయ్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరి వద్దు ఆరుతడి ముద్దు రైతులకు అవగాహన

అంగడికిష్టాపూర్ లో ఖేత్ బచావో అభియాన్ - పంట వ్యర్థాలు కాల్చొద్దు మండల వ్యవసాయ అధికారి రాము

మార్కుక్ అక్టోబర్ 22 మీడియా టుడే

మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో ఈరోజు ఖేత్ బచావో అభియాన్ లో భాగంగా రైతులకు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు కూరగాయలు తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు.దీని వల్ల నీటి వనరులు ఆదా అవ్వడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు.అలాగే పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చవద్దని, కాల్చడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైకి ముదిరాజ్ కులస్తుల ఘన సన్మానం

పర్వతగిరి, అక్టోబర్ 22, మీడియా టుడే



వరంగల్ జిల్లా, పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌కుమార్‌ను ముదిరాజ్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పర్వతగిరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్సై రాజ్‌కుమార్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రావుల రాజు, ఉపాధ్యక్షులు అల్లాడి ఎల్లస్వామి, ధోని దేవేందర్, టౌన్ అధ్యక్షుడు నిరటి వెంకన్న ముదిరాజ్, ఏఎంసీ జిల్లా డైరెక్టర్ గొడుగు బిక్షపతి ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్, మండల కార్యదర్శి గుర్రం యాదగిరి, పులుగుజ్జు రాజు, టౌన్ ఉపాధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, యువజన కార్యదర్శి నిరటి రమేష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆబాది జమ్మికుంట స్వీట్ హౌస్ తయారీ కేంద్రాల్లో బురద అపరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్వీట్ హౌస్ యాజమాన్యాలపై చర్యలుతీసుకొని స్వీట్ హౌస్ సీజ్ చేయగలరు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్ డిమాండ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

జమ్మికుంట పట్టణ కేంద్రంలో స్వీట్ హౌస్ లో నిషేధిత కలర్స్ కలుపుతూ నాసిరకమైన ఆయిల్ వాడుతూ వాడిన ఆయిల్ పదే పదే వాడుతూ ప్రజల ప్రాణాలను అనారోగ్యాలకు గురి చేస్తున్న స్వీట్ హౌస్ యాజమాన్యాలపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా మున్సిపల్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో స్వీట్ హౌస్ యాజమాన్యాల ఆగడాలకు బ్రేకులు వేయాలని ,రంగు రంగులతో స్వీట్స్ తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న వీరు పైన కఠినంగా చర్యలు తీసుకొని ప్రజలు, యువత, పిల్లలు, ముసలి వాళ్లు వరకు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రాజస్థాన్ స్వీట్ హౌస్ లపై తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

గూడూరు రైతు వేదికలో నిర్వహించిన భూమి సాగు సంరక్షణమార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్

వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

హుజురాబాద్,నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా గూడూరు రైతు వేదికలో నిర్వహించిన "భూమి సాగు సంరక్షణ" కార్యక్రమానికి హాజరైన మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, ఝాన్సీరాణి మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన"ఎల్ నినో" ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గిన కారణంగా వచ్చే రబీ కాలానికి వరి పంట వేయకుండా, ఆరుతడి పంటలు, కూరగాయల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన "ఎల్ నినో" విపత్తును మనందరం సంయుక్తంగా ఎదుర్కొని, ప్రభుత్వ సలహాలు పాటించి, ప్రభుత్వానికి సహకరించాలని, అనవసరంగా ఎక్కువ నీటి వినియోగం ఉన్న పంటలను వేసి రైతన్నలు నష్టపోవద్దని కోరినైది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య, బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగానీ శివకృష్ణ, గట్టు శ్రీధర్, కిన్నెర కృష్ణమూర్తి, ఆకిన పెళ్లి భిక్షపతి, మిల్కూరు శ్రీనివాస్, నుగ్గుల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పాక చంద్రమౌళి, భాష బోయిన రమేష్, సర్పంచులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు

జనాభా గణనకు క్షేత్రస్థాయిలో పటిష్ట ప్రణాళిక

గణన బ్లాకుల గుర్తింపుపై అధికారులకు శిక్షణ ప్రారంభం

ములుగు జిల్లా అక్టోబర్22(మీడియా టుడే)



జనాభా గణన--2027 రెండవ దశ నిర్వహ ణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పటిష్ట ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచిస్తూ, గణన బ్లాకులు, ఉప గణన బ్లాకుల ఏర్పాటుపై నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్. మహేందర్ గురువారం ప్రారంభించారు.ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అక్టోబర్ 22, 23 తేదీల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. జనాభా గణన రెండవ దశలో భాగంగా గణన బ్లాకులు, ఉప గణన బ్లాకులను గుర్తించడం, వాటి ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన జనగణన శాఖ అధికారులు వీహేందర్ బాబు, నాయుడు అధికారులకు శిక్షణ అందిస్తున్నారు.జనాభా గణన ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, గణన ప్రాంతాల గుర్తింపు, సంబంధిత అధికారుల బాధ్యతలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నారు. గణనకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు అధికారులకు అవసరమైన సూచనలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ముఖ్య ప్రణాళిక అధికారి, ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, గణాంక అధికారులు, ఈడీఎం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.వార్తను మరింత సంక్షిప్తంగా మార్చండిప్రారంభ పేరును మరింత స్పష్టంగా రాయండిపాల్గొన్న అధికారుల జాబితాను క్రమబద్ధీకరించండి అని పేర్కొన్నారు

కేటీఆర్, హరీష్‌రావులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన గుర్రపు మచ్చేందర్

నారాయణఖేడ్ నియోజకవర్గ సమస్యలపై నేతలతో చర్చ




నారాయణఖేడ్, అక్టోబర్ 22:

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులను హైదరాబాద్‌లో ఎన్నారై జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు, ఇతర అంశాలపై వారితో చర్చించినట్లు గుర్రపు మచ్చేందర్ తెలిపారు. విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి పక్కా ప్రణాళిక రూపొందించాలి

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి - పాత భూభారతి దరఖాస్తులకు నవంబర్ 15 గడువు

కొత్త దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించాలి -భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్ కుమార్



ములుగు జిల్లా ములుగు అక్టోబర్22(మీడియా టుడే)

భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి పక్కా ప్రణాళిక రూపొందించి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్లను ఆదేశించారు.గురువారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్ కుమార్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.భూముల రీ సర్వే, బృందాల ఏర్పాటు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, హైకోర్టు కేసులు, భూసేకరణ, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద క్రమబద్ధీకరణ దరఖాస్తులు, భూదాన్ భూములపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా లోకేశ్ కుమార్ మాట్లాడుతూ పాత భూభారతి విధానంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 15లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. కొత్త భూభారతి విధానంలో అందే దరఖాస్తులను స్వీకరించిన తేదీ నుంచి 30 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులను పాటించాలని సూచించారు.రీ సర్వే పురోగతి, ఇందుకు అవసరమైన బృందాల ఏర్పాటుపై సమీక్షించారు. రీ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు బృందాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. భూదాన్ భూములు, భూసేకరణ అంశాలు, హైకోర్టు కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వీరుడు పండుగ సాయన్న - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్టోబర్ 22. మీడియా టుడే:

నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల కోసం పోరాటం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు కృషి చేశారని చెప్పారు. నిజాం పాలకుల ధాన్యాగారాలను కొల్లగొట్టి, ఆ ధాన్యాన్ని పేదలకు పంచిపెట్టేవారని పేర్కొన్నారు. ధనవంతులు, పెట్టుబడి దారులు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని వివరించారు.

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా

మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన పండుగ సాయన్న చిన్నతనం నుంచే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని కలెక్టర్ తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం సాగించి, పేదల పక్షాన నిలిచిన గొప్ప ప్రజా వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్ డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిఓ శ్రీరామ్ బీసీ సంఘ నాయకులు ఈదుల యాదగిరి ముదిరాజ్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు, కళా కరుణాకర్ స్టేట్ సెక్రెటరీ, కందుల రమేష్, చలమల నరసింహ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, బూర మాల్సూర్ గౌడ్ జై గౌడ అధ్యక్షులు, పి వీరాచారి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు, డాక్టర్ కృష్ణ బంటు



టియుడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రచార కార్యదర్శి, తన్నీరు రాం ప్రభువు రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, మామిడి వెంకటేశ్వర్లు మాజీ జిల్లా అధ్యక్షులు, దున్న శ్యాం టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, ఇతర సంఘ నాయకులు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో ఘనంగా 'రావణ దహనం'

మురిపించిన సాంస్కృతిక ప్రదర్శనలు, చిన్నారుల కర్రసాము విన్యాసాలు

హిందూ ఐక్యత, ధర్మ పరిరక్షణే లక్ష్యం: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22

హిమాయత్‌నగర్,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలోహిమాయత్‌నగర్ డివిజన్‌లోని కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో రావణ దహన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విజయోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, చిన్నారులు ప్రదర్శించిన కర్రసాము విన్యాసాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఖైరతాబాద్ అసెంబ్లీ ఉత్సవ సమితి కన్వీనర్ కొయ్యాడ నర్సింగ్ మాట్లాడుతూకులమత భేదాలకు అతీతంగా హిందువులందరూ ఐక్యంగా ఉండాలనే సందేశాన్ని చాటేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ధర్మ పరిరక్షణకు, సమాజంలో ఐక్యతకు తోడ్పడతాయని పేర్కొన్నారు .హిమాయత్



నగర్ డివిజన్ కన్వీనర్ గోపిశెట్టి ప్రమోద్ మాట్లాడుతూమన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతోనే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని చెప్పారు.ఉత్సవ సమితి కో-కన్వీనర్ ధీరేందర్ బియానీ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని కొనియాడారు. ఈ సందర్భంగా కర్రసాము ప్రదర్శించిన చిన్నారులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ పిల్లలకు చిన్నతనం నుంచే ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇప్పించాలనితల్లిదండ్రులకు సూచించారు.సమితి కో-కన్వీనర్, తోటమల్లికార్జున్, మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యంగా ఉండి హిందూ రాష్ట్ర సాధన కోసం సమిష్టిగాకృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు మహేష్, సంతోష్, గోపి, నారాయణగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిద్ధేశ్వర్, కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఘనంగా దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అంబేద్కర్ అభయహస్తాన్ని అమలు చేయాలి

వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బాల నరసింహ డిమాండ్

మై డియర్ టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 22):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్లో గురువారం దళిత హక్కుల పోరాట సమితి 20వ ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. బాల నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా మొదటగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేత ,అంటరానితనంవివక్షత, దోపిడీ, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి 2026 అక్టోబర్ 22న విశాఖపట్నంలో ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల నుండి దళిత హక్కుల పోరాట సమితి సమానత్వం ,సామాజిక న్యాయం ,అభివృద్ధి ,కుల నిర్మూలన కోసం దళితులను కూడబెట్టి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పోరాటాలను చేసి దళితులకు ఉన్న హక్కులను కాపాడుతూ కొత్త హక్కులను సాధించడంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేసిందని అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేయడంలో డిహెచ్పిఎస్ మిగతా దళిత సంఘాలను కలుపుకొని పోరాటం చేయడం ద్వారానే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయబడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో అమలైనటువంటి సబ్ ప్లాన్ చట్టాన్ని స్వరాష్ట్రం వచ్చాక నాటి పాలకులు సబ్ ప్లాన్ చట్టాన్ని విస్మరించి దళితులను దగా చేస్తున్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ వారు ఎలక్షన్ మెనూ పేస్టులు పేర్కొన్నటువంటి చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పేరిట 12 లక్షల రూపాయలను ఇస్తామని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా నేటికీ ఆ యొక్క హామీని నెరవేర్చక పోవడం దళితులను మోసం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల అభివృద్ధి కోసం రుణాలను మంజూరు చేసి ఇండస్ట్రియల్ పథకంలో దళితులకు ఇవ్వాల్సిన



రాయితీలను తక్షణమే విడుదల చేయాలని, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లలో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, లేని పక్షంలో దళితులను సమీకరించి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకేశ్వరం శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొత్త రామస్వామి, అవుట వెంకటస్వామి, శివశంకర్, హుస్సేన్, శేఖర్, ఆంజనేయులు, సత్యనారాయణ, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 22:

నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాయన్నపై రూపొందించిన పాటలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ-డి నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేవన్న కారణంగా న్యాయస్థానాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిం చిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయ పరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఈ ఉపసంఘం న్యాయనిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట, మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఇప్పుడు బీసీల లెక్కలు రాజుజుజ్యూజ పక్కాగా ఉన్నాయని, పక్కా ప్రణాళికతో సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని, అన్ని వివరాలపై ఆ వర్గాలతో చర్చించి వారిలోని అపోహలను దూరం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సూచించారు.స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించాం. 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి 2025 ఫిబ్రవరి 4 నాటికి కులగణన లెక్కలు చేసి దేశానికి ఆదర్శంగా నిలబడ్డాం.ఆ కులగణన లెక్కలే బలహీనవర్గాలకు ధైర్యాన్నిచ్చాయి. అడిగే హక్కును కల్పించింది. ప్రతి ఇంటి తలుపుతట్టి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉన్నాయని భావిస్తే, ఏదైనా కారణంతో ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే, వారి వివరాలను నమోదు చేయించండి.ఒకటి అరా ఎక్కడైనా తప్పిపోతే లెక్కలను సవరించుకోవడం మన బాధ్యత. ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉంది. పక్కాగా లెక్కగట్టి సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఆశయం. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పక్కా న్యాయం జరగాలన్నదే లక్ష్యం. అని ముఖ్యమంత్రి వివరించారు.ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చాలామంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎస్సీ కులాల వర్గీకరణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు.ఇలా జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆలస్యమైనా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది. ఈ జాతి సమస్యలపై సంపూర్ణ అవగాహన నాకుంది.నిరుపేదలు, బహుజనులకు అండగా వారి భూములను రక్షించాలని, జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పౌరుషంతో నేలకొరిగినా ఫరవాలేదని సర్వం ఒడ్డి పండుగ సాయన్న పోరాటం చేశారని కొనియాడారు. నిరుపేదలు పండుగసాయన్న పేరు జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు.ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ.. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు.గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నాం.రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించింది.25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ ఎంతో మంది బహుజనుల కోసం పోరాడిన యోధులని గుర్తుచేశారు. కొందరు పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేశారు. జాతి కోసం జీవితాంతం తపించి, సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే, ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటే అని వ్యాఖ్యానించారు.సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టుగానే ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ , ఎంపీలు ఈటల రాజేందర్ , సలహాదారు వీ హనుమంతరావు , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గడ్డం మల్లయ్య 9వ వర్ధంతిలో నిరుపేదలకు అన్నదానం చేసిన గడ్డం సిద్ధులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు22/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జైన మందిర్ ఆవరణలో కీర్తిశేషులు గడ్డం మల్లయ్య తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా తన కుమారుడైన గడ్డం సిద్ధులు తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం సిద్ధులు మాట్లాడుతూ మా తండ్రి గారైన గడ్డం మల్లయ్య చనిపోయి నేటికి 9 సంవత్సరాల సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేయడం జరిగింది వారికి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. అన్నదానికి సహకరించిన అనిత కీర్తిశేషులు కమల్, విజయ్, కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల మురళి, తిప్పారపు రాములు, నల్లగొని శ్రీనివాస్, చిరబోయిన రమేష్, వల్లెపు పరుశరాములు, కాటబోయిన రాజు, కుమ్మరిండ్ల శ్రీకాంత్, తాటిపాముల సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ,అధికార దాహానికి బలవుతున్న రైతులు

మురుగునీటి కాలువకు అడ్డుకట్ట - పంట పొలాలకు మురికి నీరు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు22/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మురుగునీటి కాలువకు అడ్డుకట్ట వేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో గ్రామంలోని మురుగునీరు కాలువ ద్వారా వాగులోకి వెళ్లేదని,అయితే కొంతకాలం క్రితం కాలువకు అడ్డుకట్ట వేయడంతో సమీపంలోని సుమారు ఏడుగురు రైతులకు చెందిన పంట పొలాల్లోకి మురుగునీరు చేరి పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని రైతుల్లో ఒకరైన బీమగోని సంతోష్ గౌడ్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో, తన సొంత ఖర్చులతో కాలువలోని అడ్డుంకి నుంచి వాగు వరకు మురుగునీరు సాఫీగా వెళ్లేలా కాలువ తవ్వించినట్లు తెలిపారు. దీంతో రైతులకు ఇబ్బందులు తొలగినప్పటికీ, ఇటీవల మళ్లీ కాలువకు అడ్డుకట్ట వేయడంతో మురుగునీరు తిరిగి పంట పొలాల్లోకి చేరుతోందని రైతులు పేర్కొంటున్నారు. మురుగునీరు నిలిచిపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు, న్యాయం జరిగే వరకు కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కాలువకు అడ్డుకట్ట తొలగించి, మురుగునీరు వాగులోకి వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు భీమగోని రామచంద్రం, భర్ల కిష్టయ్య, భూమయ్య, దూడల బాగయ్య, వల్దేశి శ్రీను, తదితరులు కోరుతున్నారు.

ఎలినినో ప్రభావం గ్రామసభల నిర్వహణ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు22/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు తుక్కాపురం, కూరెళ్ల,పుల్లాయిగూడెం గ్రామాల్లో ఎలినినో ప్రభావం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సాగునీరు, తాగునీటి, విద్యుత్ సమస్యలను, అధిగమించడంతో పాటు, గ్రామాల్లో కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభల్లో నీటి వనరుల సంరక్షణ, నీటి కొరత నివారణ, ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు పని కల్పించడం వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించి, అవసరమైన చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీవో నారాగోని శ్యామ్ కుమార్ గౌడ్, ఏఈ మెహర్ సాయి, ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్,వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో ఘనంగా తెలంగాణ రాబిన్‌హుడ్ శ్రీ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

ఉప్పల్, మీడియా టుడే, అక్టోబర్ 22



ఈరోజు రామంతాపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ కొంపల్లి ఉపేందర్ గారి ఆధ్వర్యంలో రామంతాపూర్ చెరువుకట్టపై ఉన్న శ్రీ పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు శ్రీ పండుగ సాయన్న సేవలను, ధైర్యసాహసాలను, పేద ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముదిరాజ్ సమాజ ఐక్యతకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అడ్వైజర్లు జి. సురేష్, జగదీష్, జెట్టప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్, ఉపాధ్యక్షులు పి. మురళీకృష్ణ, కె. చంద్రకాంత్, కార్యదర్శులు జి. ప్రవీణ్, స్వామి, కృష్ణ, కీర్తి, కోశాధికారి కె. మనోజ్, సంఘం సభ్యులు అశోక్, మీడియా సెల్ ప్రతినిధి టి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.రామంతాపూర్ చెరువుకట్టపై పండుగ సాయన్న విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న శ్రీ పండుగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు సంఘం నాయకులు, సభ్యులు బయలుదేరారు.ఈ కార్యక్రమం ద్వారా శ్రీ పండుగ సాయన్న చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పాన్ని సంఘం నాయకులు చాటిచెప్పారు.

దొరల దోపిడీని ఎదిరించిన తెలంగాణ రాబిన్‌హుడ్ ప్రజా వీరుడు పండుగ సాయన్న!

అణగారిన వర్గాల ఆకలి తీర్చి, పేదల పాలిట ఆపద్బాంధవుడిగా నిలిచిన పండుగ సాయన్న!

నారాయణపేట జిల్లాలో అధికారికంగా జయంతి వేడుకల నిర్వహణ



నారాయణపేట, అక్టోబర్ 22, మీడియా టుడే ప్రతిని

తెలంగాణ ప్రభుత్వం పేదల బాంధవుడు పండుగల సాయన్న జయంతిని (సెప్టెంబర్ 22న) అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన సందర్భంగా, నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీను ఆధ్వర్యంలో, ముదిరాజ్ కులస్తుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ?ముందుగా పండుగల సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పండుగల సాయన్న పేద ప్రజల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం చేసిన కృషి మరవరానిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల బాగుకోసం సాయన్న పడ్డ శ్రమ ఎంతో ఆదర్శనీయమైనదని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు: వకీల్ సంతోష్, పోలమోని కృష్ణ, కొనంగేరి జనార్ధన్, పోషల్ రాజేష్, కాకర్ల భీమయ్య, మల్లేష్, నరసింహ, పల్లె రఘు, గబ్బర్ రాజు మరియు కులస్తులు మాట్లాడుతూ.. పండుగల సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా, ముదిరాజ్ కులాన్ని బీసీ-డీ వర్గం నుండి బీసీ-ఏ వర్గానికి మార్చి తమ సామాజిక, ఆర్థిక వికాసానికి తోడ్పడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 22

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో సి.ఐ రవి, ఆర్.ఐ రమేష్, ఎస్.ఐ కిరణ్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనం పెళ్లిలో గ్రామసభ

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే

అక్టోబర్ 22: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం లో జనంపల్లి,ఇస్కిళ్ళ, ఉత్తుటూర్ గ్రామ పంచాయతీలలో స్పెషల్ గ్రామ సభ లో ఎల్ -నినో - ప్రభావం వలన కరువు తీవ్రత కారణంగా రాబోయే రోజుల్లో తాగు నీరు,సమస్య కూడా ఎక్కువ అవుతుందని ఉదేశ్యం తో ప్రతి రైతు పొలానికి పంట కుంట, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత మరియు ప్రతి ఊరికి ఊట కుంట ఇంకా వివిజీ రామ్ జి లో మనకు అనుగుణంగా ఉన్న పనులు మరియు భూగర్భ జలాలు పెపోందించడానికి నెల కోతకు గురికాకుండా వర్షపు నీటి ని నిల్వ చేసుకునే పనులు గుర్తించాలని అట్టి పనుల మీద అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవ రెడ్డి,తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,ఎంపీడీఓ రాములు,అగ్రికల్చర్ ఆఫీసర్ ఏజాజ్ అహ్మద్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఆశీష్ రాఘవ,ఎంపీవో రఫీ, ఏపీవో వెంకన్న, ఏపీఎం జానీ, హెచ్ ఈ ఓ గోపాల్,సర్పంచ్ సరోజ, వార్డు సభ్యులు,వి బి జి రామ్ జి సిబ్బంది,మండలం ఆఫీసర్ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే, అక్టోబర్ 22 :

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వేడుకలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు ఆయన అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గురువుకు ఘన సన్మానం శిష్యుల గురుభక్తికి నీరాజనం!

జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బూడిద శ్రీనివాస్‌కు ఆత్మీయ అభినందన సభ

ఆలేరు లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా సత్కరించిన అమ్మనబోలు 2002--2003 పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ గురువుల సమక్షంలో ఆత్మీయ వేడుక గురువు--శిష్యుల అనుబంధానికి నిదర్శనం



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 22/మీడియా టుడే:

ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువులను గౌరవించుకోవడం సమాజానికి గర్వకారణం. ఈ స్ఫూర్తిని చాటిచెప్పేలా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్‌ను అమ్మనబోలు గ్రామానికి చెందిన 2002--2003 విద్యా సంవత్సరపు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆలేరులోని లక్ష్మీ గార్డెన్‌లో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ గురువుపై ఉన్న గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు.గురువు సేవలకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టంగుటూరులో సీనియర్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా విధులు నిర్వహిస్తున్న బూడిద శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మార్గదర్శకత్వం అందించిన గురువును గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లో గురువుల పాత్ర అమూల్యం విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయ పడ్డారు. గురువులు అందించే విద్య, మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేస్తాయని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయి ఎన్నో సంవత్సరాలు గడిచినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును గుర్తుంచుకుని, ఆయన సాధించిన విజయాన్ని తమ విజయంగా భావిస్తూ సన్మానించడం గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్ తమకు గర్వకారణంగా నిలిచారని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ప్రోత్సాహం కలుగుతాయని అన్నారు. పూర్వ గురువుల సమక్షంలో ఆత్మీయ వేడుక.ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు సిఎచ్ వెంకటచలం, అంబాజీ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ గురువుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మరో గురువును సన్మానించడం గురువు--శిష్యుల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.పూర్వ విద్యార్థులు గొర్ల సిరియాల, గనగాని పద్మ, బీస కృష్ణంరాజు, ఆలేటి నరేష్, బి. పరమేశ్, కే. కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బూడిద శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. గురువు సాధించిన గౌరవం.శిష్యులు అందించిన సన్మానం! చదువు చెప్పిన గురువును జీవితాంతం గుర్తుంచుకోవడం, ఆయన సేవలను గౌరవించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఆత్మీయత, ఆనందం, గురుభక్తి నిండిన ఈ సన్మాన కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసింది. గురువు పట్ల తమకున్న కృతజ్ఞతను ఘనంగా చాటుకున్న అమ్మనబోలు పూర్వ విద్యార్థుల ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంది.

ఎంపీ బలరాం నాయక్,కుంట ఎమ్మెల్యే లఖ్మాను కలిసిన గురిజాల

- పినపాక రాజకీయాలపై సుదీర్ఘ చర్చ.



మణుగూరు, అక్టోబర్ 22(మీడియా టుడే):

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి గురువారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,ఛత్తీస్ ఘడ్ మాజీమంత్రి, కుంట ఎమ్మెల్యే కవాసి లఖ్మా లను మర్యాదపూర్వకంగా కలిసారు.సారపాక ఐ టి సి విశ్రాంతి భవనంలో సుమారు గంటన్నర సేపు పినపాక రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు.ముందుగా ఇద్దరిని కలిసిన గురిజాల శాలువాలతో సన్మానించారు.పినపాక నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ యొక్క పనితీరు,సంక్షేమ పథకాల అమలుపై ముచ్చటించారు. అంతే కాకుండా మున్ముందు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లాలనే అంశాలపై చర్చించారు.

నిశ్చితార్థ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు







కూకట్‌పల్లి, అక్టోబర్ 2

,(మీడియా టుడే ప్రతినిధి)

కేపీహెచ్‌బీలోని శ్రీశ్రీ బ్యాంక్వెట్ హాల్‌లో కూకట్‌పల్లి కాపు సంఘం నాయకులు దుట్ట శంకర్ గారి కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. శంకర్ గారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వేడుకకు హాజరైన మిత్రులు, శ్రేయోభిలాషులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కొద్దిసేపు ఆత్మీయంగా గడిపారు.

పోలీసు శాఖ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు

- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22 (మీడియా టుడే):

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు శాఖ పనితీరు, నేర పరిశోధన విధానాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా షీ టీమ్స్, భరోసా కేంద్రం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ సేఫ్టీ వింగ్ సేవలతో పాటు ఫింగర్‌ప్రింట్, క్లూస్ టీమ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, కమ్యూనికేషన్ విభాగాల పనితీరును అధికారులు వివరించారు. నేర పరిశోధనలో శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా చూపించారు.మహిళలు, బాలల భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆదినారాయణ, సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమ్మవారి విగ్రహం బహూకరించిన నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 22 :



తెలంగాణ ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన చరిత్రకు దక్కిన గొప్ప గౌరవమని ప్రజా పోరాట యోధుల జీవితాలను గుర్తించి, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ అభినందనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి పర్యవేక్షణలో అధికారికంగా నిర్వహించిన 174 వ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై పాల్గొని సాయన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం పట్ల నీలం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల హృదయాల్లో నిలిచిన పండుగ సాయన్నకు అధికారికంగా గుర్తింపు కల్పించిన ముఖ్యమంత్రికి నీలం మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్‌కు దసరా శుభాకాంక్షలు



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 22

మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు.జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల రెడ్డి గురువారం తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచి ఆధిపత్య శక్తులను ఎదిరించిన వీరుడు పండుగల సాయన్న.

-ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

-తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్నకు ఘన నివాళి.

- పాలమూరు యూనివర్సిటీ లో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి.



మహబూబ్‌నగర్. అక్టోబర్ 22 (మీడియా టుడే):-

పండుగల సాయన్న 174వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజల హక్కుల కోసం పోరాడి, నిరంకుశ పాలనను ఎదిరించిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. నిజాం పాలన కాలంలో తెలంగాణలో సాగిన తిరుగుబాట్లు, ప్రజా ఉద్యమాల చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆనాటి దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, అధికారుల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచిన ధీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. సంపన్న వర్గాల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ఆయన పోరాటం సాగించారని పేర్కొన్నారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న , కేవలం సంపన్నుల నుంచి సంపదను తీసుకుని పేదలకు పంచిన వ్యక్తి మాత్రమే కాదని, ఆనాటి నిరంకుశ అధికార వ్యవస్థను సవాలు చేసి, ప్రజల కోసం ప్రత్యామ్నాయ పాలనా వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రయత్నించిన పోరాట యోధుడని ఆయన గుర్తుచేశారు. సామాజిక అసమానతలు, ఆధిపత్య శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అప్పటి ఆధిపత్య వర్గాల కుట్రల నేపథ్యంలో ఆయన ప్రాణాలు కోల్పోయినప్పటికీ, వారి పోరాట స్ఫూర్తి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు. తరతరాలుగా జానపద కళాకారులు, ముఖ్యంగా 12 మెట్ల కిన్నెరపై వీరోచిత గాథలను ఆలపించే కళాకారులు పండుగ సాయన్న చరిత్రను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ఆయన జీవితం, పోరాటం, త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే ఆ మహనీయుడికి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా భవిష్యత్తు తరాలకు వారి జీవిత విశేషాలు అందించాలనే ఉద్దేశంతో రవీంద్ర భారతిలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ లో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. మన్యం కొండ దేవాలయం దగ్గర భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు జ్యోతి, షబ్బీర్ అహ్మద్, ఉమర్ కొత్వాల్, రమేష్ రెడ్డి అవేజ్, రమేష్ బాబు నాయకులు రాజేందర్ రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి, నాచా శ్రీనివాస్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, నేహా శ్రీ, గుమ్మాల శ్రీనివాస్, వెంకట నర్సయ్య, వర్దరవి , ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సభ కన్వీనర్ మెట్టుకాడి శ్యాం, చందు యాదవ్, అబ్దుల్ హక్, రాచాల మురళి, తుప్పలి ఆంజనేయులు, సేవదల్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విధులు, పరికరాలపై విద్యార్థులకు అవగాహన

- మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

మణుగూరు, అక్టోబర్ 22 (మీడియా టుడే):



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు డీఎస్పీ వి. రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను విద్యార్థులకు వివరించారు. పోలీసుశాఖలో వినియోగించే వివిధ పరికరాలను చూపించి, వాటి పనితీరుపై అవగాహన కల్పించారు.

పుల్లూరి దిలీప్ గౌడ్ కుటుంబానికి రూ.36,500 ఆర్థిక సాయం



పర్వతగిరి:, అక్టోబర్ 22 మీడియా టుడే

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పుల్లూరి దిలీప్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి పర్వతగిరి గౌడ సంఘం, మేషినేని సరోజన అండగా నిలిచారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, గౌడ సంఘం తరఫున రూ. 26,500, మేషినేని సరోజన రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 36,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. దిలీప్ గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేషినేని వంశీ, పర్వతగిరి గౌడ సంఘం అధ్యక్షుడు తీగల వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడు కక్కర్ల యాకాంరం గౌడ్, కార్యదర్శి మడ్డి వెంకన్న గౌడ్, గిరిగాని యాకన్న గౌడ్, రంగు జనార్దన్ గౌడ్, మాజీ ఎంపీపీ రంగు కుమార్ గౌడ్, ఫర్టిలైజర్ వ్యాపారి రంగు కుమార్ గౌడ్, రావూరు మాజీ సర్పంచ్ బండి సంతోష్ గౌడ్, డైరెక్టర్లు చీకటి యాకన్న గౌడ్, ముంజ శ్రావణ్ గౌడ్, చిర్రా శేఖర్ గౌడ్, బందారపు రంజిత్ గౌడ్, తాళ్లపల్లి వెంకన్న గౌడ్, దయాకర్ గౌడ్, సమ్మసాయిల గౌడ్, బైరి రాజశేఖర్, దుబాయ్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 22 :

విజయానికి ప్రతీకగా, ధర్మానికి ప్రతిరూపంగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గురువారం హైదరాబాద్లోని మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్లోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా పండగ సాయన్న జయంతి కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 22):



ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం, బహుజన వీరుడు మరియు తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరైపండగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తుందనిదొరల దోపిడీకి, పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి పండుగ సాయన్న అని సీఎం కొనియాడారని. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, మరియు ఆకలి లేని సమాజం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, నిరంజన్, వెంకటేష్ , రేణయ్య, పాల్గొన్నారు.

ఎస్సై ప్రవీణ్‌ను కలిసి సత్కరించిన స్వేరోస్

వర్ధన్నపేట అక్టోబర్ 22 మీడియా టుడే



పర్వతగిరి మండలం లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించి వర్ధన్నపేటకు బదిలీపై వెళ్లిన బోగం ప్రవీణ్ సార్ ని స్వేరోస్ నాయకులు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ ప్రవీణ్ సార్ తన విధినిర్వహణ లో అందరి మన్ననలను పొందారని తన విశిష్టమైన సేవల ద్వారా అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు జిల్లా అధ్యక్షులు కందికట్ల ప్రవీణ్ జోనల్ నాయకులు జంగిలి యాకయ్య జిల్లా నాయకులు గారె జయరాజ్, చెడుపాక సిద్దు, మధు, గోగుల బాబు, గణేష్, మహేష్, అభి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాటా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 22 :



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహని వారి నివాసంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న తెలిపారు. సంక్షేమ పథకాలు అందరికీ అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన.ఎమ్మెల్యే



అచ్చంపేట (అక్టోబర్ 22) జన సూర్య శ్రీ

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం తిరుమలపూర్ గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ భవనానికి గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షులు దిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పటిష్ట నిఘాతో ప్రశాంతంగా దుర్గామాత నిమజ్జనం

- 300 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు- ప్రశాంతంగా దుర్గామాత నిమజ్జనం

- భైంసా ముధోల్ లో భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.



భైంసా అక్టోబర్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవాలు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. భక్తులు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. సుమారు 300 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లా జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.దుర్గామాత నిమజ్జనోత్సవాల సందర్భంగా భైంసా పట్టణాన్ని నాలుగు సెక్టర్లుగా విభజించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పంజేసా మసీదు, పురాణ బజార్, బ్రాహ్మణ గల్లి, బట్టి గల్లి, కిసాన్ గల్లి, పిపిరి కాలనీ, కుబేర రద్దా, పంజేసా చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో పోలీసులను మోహరించారు. నిమజ్జన శోభాయాత్ర సాగే మార్గాలు, ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పరిస్థితులను అదుపులో ఉంచేందుకు పుషింగ్ పార్టీలు, రూఫ్‌టాప్ బందోబస్తు, బైక్ పెట్రోలింగ్, స్టాటిక్ బందోబస్తును ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించారు.ముధోల్‌లోనూ భద్రతా ఏర్పాట్ల పరిశీలనభైంసా పట్టణంతో పాటు ముధోల్ పట్టణంలోనూ జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా పర్యటించి దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు, భద్రతా చర్యలను సమీక్షిస్తూ అధికారులకు తగిన సూచనలు చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసింది.దుర్గామాత నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేయడం వల్ల నిమజ్జన కార్యక్రమాలు సజావుగా ముగిశాయని పేర్కొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భక్తులు, దుర్గామాత మండపాల నిర్వాహకులు, ప్రజలకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేసింది.ఈ బందోబస్తు పర్యవేక్షణలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

మంత్రి శ్రీధర్ బాబు -శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 22 న్యూస్

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతుగా విద్యావంతులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ అమూల్యమైన ఓటును వేయాలని ఆయన కోరారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ, ఎన్నికలకు పకడ్బందీగా సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఏఐసీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.అలాగే మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు దారాసింగ్ జాదవ్, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు, వివిధ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రహదారుని బ్లాక్ చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

మహేంద్ర నగర్ కాలనీవాసులు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 22)



అచ్చంపేట పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీలో ఇద్దరు ఎదురెదురు ఇంటి వ్యక్తులు గొడవ పడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా వాళ్ళ ఇంటి ముందున్న రోడ్డును బ్లాక్ చేస్తున్నారు. డ్రమ్ములో ఇసుక పోసి రోడ్డుకు అడ్డంగా పెడుతున్నారు. చుట్టుపక్కల ఇండ్లకు మున్సిపాలిటీ చెత్త బండి, మంచినీళ్ల ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలు రావడానికి ఇబ్బందిగా ఉందని. వాటిని తీసి వెళ్లే క్రమంలో వాళ్ళు గొడవ పడుతున్నారని ఆ వాహనదారులతోటి. ఆ ఇంటి యజమానులు ఒకరు షారుక్ భారత్ గ్యాస్ లో పనిచేస్తున్నారని , ఇంకొకరు వారి ఇంటి ఎదురుంగ వ్యక్తి తను ఇంతకుముందు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న క్లబ్లో పనిచేసేవాడని, కాలనీవాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే కాలనీ రహదారికి ఇబ్బంది కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొమరం భీమ్, పండుగ సాయన్న స్ఫూర్తితో ఉమామహేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టాలి

టి జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 22):



ఆదివాసీ, గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, బహుజన పోరుబిడ్డ పండుగ సాయన్న జయంతి సందర్భంగా అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు పాతకుల శ్రీశైలం మాట్లాడుతూ "జల్, జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. అదేవిధంగా పాలమూరు బిడ్డ, బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.నల్లమల ప్రాంత అభివృద్ధితోపాటు అచ్చంపేట, లింగాల, బల్మూరు, అమ్రాబాద్ మండలాలకు సాగునీరు, తాగునీరు, అందించేందుకు ఉమామహేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు ప్రజలకు తాగునీటి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క బాలకృష్ణయ్య, భారత రాజ్యాంగ సమితి అధ్యక్షుడు విజయమోహన్, బీసీ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, టీజేఏసీ నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం

గరిడేపల్లి, అక్టోబర్ 22. మీడియా టుడే:



నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పొనుగోడు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రెండు లక్షల ఉద్యోగాలు, నాలుగువేల రూపాయల నిరుద్యోగ భృతినీ ఇస్తామని మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక యువతని పూర్తిగా మర్చిపోయారన్నారు. చదువుకునే విద్యార్థినిలకు స్కూటీ లు ఇస్తామని చెప్పి వారిని కూడా మభ్య పెట్టారన్నారు. కేసీఆర్ హయాంలో ప్రతి యేట టీఎస్పిఎస్సి (ట్రూజాజ)ద్వారా వేలాది ఉద్యోగాలు భర్తీ చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఒక భారీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం వారి అసమర్థ పాలనకి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలకు ఇప్పటి వరకు నియామక పత్రాలు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు పిఆర్సి (ర్=జ) ఇవ్వకపోగా ఇవాల్సిన డిఏ(ణూా) లలో కేవలం రెండు డీఏ లే ఇచ్చి కంటి తుడుపు చర్యలు చేపట్టారన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కునీ వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాడే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెళ్ళచెరువు వెంకటరమణ, మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు, నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, అనంతు చంద్రయ్య గౌడ్, నందిపాటి నరహరి, రామ్ సతీష్, పొలంపల్లి మహా ఆంజనేయులు, బత్తినీ మహేష్, రామ్ సంపత్, మామిడి నవీన్, కురి శివ, చామకూరి సైదులు, నందిపాటి కార్తిక్, నందిపాటి శ్రవణ్, రణపంగ సుందర్, పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో పండుగ సాయన్న జయంతి వేడుకలు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి అన గారిన వర్గాల ఆకలి తీర్చడానికి తన ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన వీరుడు పండుగ సాయన్న అన్నారు సమాజ కోసం సర్వస్వం త్యాగం చేసిన ఇటువంటి మహనీయుల చరిత్రను మరుగున పడనీయకుండా భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వివి రమణ. హుస్నాబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెన్న రాజు. మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి. సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య. జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

రామచంద్రాపురంలో ఘనంగా దసరా ఉత్సవాలు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 22 :

రామచంద్రాపురం డివిజన్ లో దసరా ఉత్సవాలు మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనీవినీ లేని రీతిలో బాణసంచాతో రామచంద్రాపురం సండే మార్కెట్ మొత్తం విద్యుత్ దీపాలతో కళకళలాడింది. డివిజన్లోని శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న సండే మార్కెట్ ఆవరణంలో పెద్ద ఎత్తున రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, తన స్వచ్ఛంద సంస్థ పిఎన్ ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో దసరా పండుగ సందర్భంగా రవణాదహనకండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా రామచంద్రాపురం మందుముల, శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, ఆలయంలో జమ్మి పూజ చేసి, పెద్ద ఎత్తున ర్యాలీ గా గాంధీ బాలవిహార్ పార్క్ లో ఏర్పాటు చేసిన జమ్మి పూజ కార్యాలయంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి,సండే మార్కెట్ లో రావణదహనకండ కార్యక్రమంలో అందరితో కలిసి పాల్గొనడం జరిగింది.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి

యాచారం, అక్టోబర్ 22 (మీడియా టుడే):



మండల ముదిరాజ్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజులు భారీగా హాజరయ్యారు. వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం పెద్దలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నీలం శ్రీకాంత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు జంగయ్య, సోమ రాములు, భరత్, శ్రీకాంత్, పాండు, తలారి మహేందర్, తలారి యాదగిరి, నీలం మహేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, కేశవులు, గణేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న మండల ఆర్యవైశ్య సంఘం

నడిగూడెం, అక్టోబర్22. మీడియా టుడే



నడిగూడెం మండలం కరివిరాల గ్రామ వాస్తవ్యులు అయిన చల్లా వెంకన్న గారి కుమార్తె సాయి భవిత కాలేజీ ఫీజు నిమిత్తం మండల ఆర్యవైశ్య సంఘం తరపున ఈరోజు 20216/-రూపాయలు కరివిరాల వెళ్లి ఇవ్వడం జరిగినది కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అరవపల్లి హనుమంతరావు గారు ప్రధాన కార్యదర్శి వందనపు చంద్రమోహన్ గారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు గారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు గారు మరియు చల్లా అశోక్ కుమార్ గారు చిత్తలూరి చంద్రశేఖర్ గారు పాల్గొనడం జరిగింది

మరణించిన కుటుంబానికి బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చేయూత

యాచారం ,అక్టోబర్ 22 (మీడియా టుడే



మండలంలోని నందివనపర్తి గ్రామానికి అనుబంధంగా ఉన్న బొల్లిగుట్ట తండాకు చెందిన సభావత్ చంద్రియా మృతి చెందడంతో, బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు .కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నూకం శ్రీలత--మహేందర్, మహ్మద్ హాజీ, సభావత్ హరీశ్వర్, కాంగ్రెస్ నాయకులు తెల్గమల్ల రవి, జెనిగే వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు బండి ఉమారాణి--అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన రోడ్డు పై గుంత

నడిగూడెం, అక్టోబర్ 22. మీడియా టుడే:



మండల కేంద్రమైన నడిగూడెం నుండి కాగిత రామచంద్రపురం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో రహదారిపై ఏర్పడిన గుంట రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాహనాల రాకపోకలతో రోజురోజుకు గుంట పెద్దగా అవుతుంది. దీంతో ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వివిధ గ్రామాలకు ఎన్నో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారిపై గుంట పడటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని మాజీ కోఆప్షన్ ఎస్కే. జలీల్ అన్నారు. మండలంలోని రామచంద్రాపురం, సిరిపురం, వల్లపురం, నారాయణపురం, ఖమ్మం, పాలేరు , కరివిరాల, చెన్నకేశవపురం తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డుపై పడ్డ గుంట రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నందున అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు జరిపించాలని జలీల్ కోరారు. లేనిపక్షంలో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

కంపసాగర్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

త్రిపురారం అక్టోబర్ 22 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



రం మండలం కంపసాగర్ గ్రామంలో నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ మండల అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కొండా రమాదేవి భాస్కర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న 174వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపినకరీంనగర్ జిల్లా

మన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సిద్ధి సంపత్ ముదిరాజ్

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 22 :



కరీంనగర్ జిల్లాలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షుడు సిద్ధి సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఉదయం అలుగునూర్ బ్రిడ్జి వద్ద పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకై భూమి పూజ నిర్వహించిన అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం పట్ల మన ముదిరాజ్ మహాసభ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సిద్ధి సంపత్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు . అల్లునూర్ వద్ద పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు . తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్లోని రవీంద్ర భారతికి ముదిరాజ్ కులస్థులు తరలివచ్చి పండుగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్ ముదిరాజ్ , జిల్లా ఉపాధ్యక్షుడు గుడెల్లి మల్లేశం ముదిరాజ్ , రేగుల రమేష్ ముదిరాజ్ , పిట్టల రవీందర్ ముదిరాజ్ , చిక్కుడు రాజయ్య ముదిరాజ్, కూనచ్చుల మహేందర్ ముదిరాజ్, నిమ్మల కిషన్ ముదిరాజ్ , ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



తొర్రూరు,అక్టోబర్ 22 (మీడియా టుడే)

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని స్థానిక అతిథి గృహంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలువాల సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, మండల కార్యదర్శి పులుగుజ్జు మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న పేద ప్రజల పక్షాన నిలిచి, అప్పటి సమాజంలో నెలకొన్న అన్యాయాలు, దోపిడీ, ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని కొనియాడారు. సంపద, అధికారం కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమై, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలంలో సాయన్న అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగిన ప్రజా వీరుడిగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.పండుగ సాయన్నను తెలంగాణ ప్రజలు పేదల పాలిట ఆశాజ్యోతిగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తుంచుకుంటారని నాయకులు తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, పేదలకు అండగా నిలిచే గుణం, సమాజంలో సమానత్వం ఉండాలనే ఆకాంక్ష ఆయన జీవితంలో కనిపిస్తాయని అన్నారు. ఆయన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం మాత్రమే కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.పండుగ సాయన్న చేసిన పోరాటాలు, ప్రజలకు అందించిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు అన్నారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ఆయన చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.చరిత్రలో మరుగునపడిన ప్రజా వీరుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, పండుగ సాయన్న వంటి మహనీయుల పోరాటాలను పాఠ్యాంశాల్లోనూ, ప్రజా కార్యక్రమాల్లోనూ ప్రస్తావించడం ద్వారా యువతకు వారి సేవలను పరిచయం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా ఆయన త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, సమాజంలో ఐక్యత, సేవాభావం, ఆత్మగౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య ముదిరాజ్, గుంటుక వెంకటేష్ ముదిరాజ్, కొండా వెంకన్న ముదిరాజ్, భాషబోయిన పూర్ణచందర్ ముదిరాజ్, చాట్ల సతీష్, కాగు నవీన్ ముదిరాజ్, రెడ్డబోయిన దిలీప్ ముదిరాజ్, పులుగుజ్జు మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది: అదనపు కలెక్టర్ సంపత్‌రావు

ట్యాంక్‌బండ్‌పై, ప్రతి జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి

పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి: మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్



మీడియా టుడే, ములుగు జిల్లా, అక్టోబర్ 22:

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా, బహుజన బంధువుగా పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ములుగు జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంపత్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి డి. రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్దలు పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్‌రావు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జీవితం, ఆయన సామాజిక సేవలు, ప్రజల కోసం చేసిన కృషి భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో మహనీయుల పాత్రను గుర్తించడం, వారి చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని పేర్కొన్నారు.

పండుగ సాయన్నకు సముచిత గుర్తింపు కల్పించాలి

మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జయంతి వేడుకల నిర్వహణ కోసం కృషి చేసిన ముదిరాజ్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రకు తగిన గుర్తింపు కల్పించేందుకు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా ఆయన పోరాట స్ఫూర్తి, సామాజిక సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.

బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి

ముదిరాజ్ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ వర్గాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్‌లకు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా మరింత ప్రోత్సాహం లభించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్ర

పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ కోరారు. ఆయన చేసిన సేవలు, పోరాటాలు, సామాజిక కృషి గురించి విద్యార్థులకు తెలియజేయడం ద్వారా భావితరాల్లో సమాజ సేవ పట్ల స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. మహనీయుల చరిత్రను విద్యా వ్యవస్థలో భాగం చేయడం ద్వారా వారి ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి పీఏసీఎస్ చైర్మన్ బొల్లు దేవేందర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, లక్నవరం సరస్సు మాజీ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న ముదిరాజ్, ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శానవేని అశోక్ ముదిరాజ్, సర్పంచ్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, మెపా జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ కంబాల రవి ముదిరాజ్, మారబోయిన రవీందర్ ముదిరాజ్, ల్యాగల రాజు ముదిరాజ్, శానవేని సురేష్ ముదిరాజ్, మేకల రమేష్ ముదిరాజ్, తవిటి దిలీప్ ముదిరాజ్, కంకణాల గణేష్ ముదిరాజ్, దండు అశోక్ ముదిరాజ్, పెద్ది నరసింహ ముదిరాజ్‌తో పాటు పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్దలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో కరువు మండలాలుగా ప్రకటించాలి



అనంతగిరి అక్టోబర్ 22 మీడియా టుడే-:

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం

ఇవ్వాలి..ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే కరువు మండలాలను ప్రకటించి, రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ.25 వేల పరిహారం అందించాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం, బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడకపోవడం వంటి కారణాలతో ఈ ఏడాది తెలంగాణలో సాధారణ వర్షపాతం కంటే సుమారు 23 శాతం తక్కువ వర్షాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల పరిధిలోని 12,760 గ్రామాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, 11,479 గ్రామాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదై పంటలు ఎండిపోయాయని తెలిపారు. దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.బోర్లు, బావులు ఎండిపోవడంతో తాగునీరు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు విద్యుత్ కోతల కారణంగా పంటలకు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే అప్పులు, పెట్టుబడి భారాలతో సతమతమవుతున్న రైతులకు పంట దిగుబడులు తగ్గిపోవడం మరింత నష్టాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటివరకు తగిన కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు.

సంఘం ప్రధాన డిమాండ్లు ఇవే..

రాష్ట్రంలోని కరువు ప్రభావిత 18 జిల్లాల్లో కరువు మండలాలను ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించాలని అంజయ్య డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని కోరారు.పశువులకు పశుగ్రాసం, ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ కోతలను నిలిపివేసి వ్యవసాయానికి రోజుకు తొమ్మిది గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, రైతులపై అదనపు విద్యుత్ భారం మోపవద్దని సూచించారు. పంట నష్టపోయిన రైతుల రుణాలను వడ్డీ రహితంగా పునఃషెడ్యూల్ చేసి, రుణాల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. లేకపోతే ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మట్టపల్లి అంజయ్య హెచ్చరించారు.

ఎంవీఎస్ఆర్ కళాశాల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు, క్షతగాత్రులకు రూ.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి

కోదాడ, అక్టోబర్ 22 (మీడియా టుడే)-:

హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా దాండియా వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న ప్రమాదంపై కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఓయూ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్ న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో లైటింగ్ పోల్ కూలిపడటంతో విద్యార్థిని సోనీ నారాయణ దాస్ మృతి చెందగా, మరో 25 మంది గాయపడిన నేపథ్యంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, గాయపడిన బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఈవెంట్ల నిర్వహణకు అనుమతించిన ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఈ ప్రమాదానికి కారణమైందని ఆరోపిస్తున్న సాకేత్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సోంపంగి అఖిల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా



సంబంధిత అధికారులు కఠినమైన భద్రతా నిబంధనలు అమలు చేయాలని కోరారు.

నర్సంపేట నుంచి తెలంగాణ రక్షణ సేనలోకి భారీగా చేరికలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానించిన డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుంచి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలోకి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరారు. వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన 'పంచజన్యం' కార్యక్రమాన్ని గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 22 :

నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడీఓసీ లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ. సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం
పోరాడిన యోధుడు పండుగ సాయన్న
పలుగుగడ్డలో ఘనంగా జయంతి వేడుకలు



జగదేవ్‌పూర్ (మీడియా టుడే) అక్టోబర్ 22,

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలుగుగడ్డ గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నర్ర కనకయ్య, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల ఎల్లేష్ ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం పండుగ సాయన్న చేసిన సేవలను స్మరించుకోవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్‌కుమార్, ఉప పెద్దమనిషి రామచంద్రం, మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి, ముదిరాజ్ సంఘం నాయకులు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి, కార్మిక హక్కులపై విస్తృత అవగాహన కల్పించాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

స్వేచ్ఛారథం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 22

వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మిక హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్వేచ్ఛారథం ప్రచార వాహనాన్ని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వెట్టి చాకిరి నిషేధానికి పకడ్బందీ చట్టాలు అమల్లో ఉన్నాయని, వెట్టి చాకిరికి గురైన బాధితులను గుర్తించడం, రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ 080-69434343 గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి ఆర్ కృష్ణ సాగర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏడీ మైన్స్ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి: బాపు మల్ శెట్టి

నారాయణఖేడ్, అక్టోబర్ 22:



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మన టిఫిన్ సెంటర్, భోజన హోటల్‌ను నారాయణఖేడ్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాపు మల్ శెట్టి గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ హోటల్‌కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హోటల్ యజమానులు రితిక, రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓం ప్రకాశ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు భీమయ్య ముదిరాజ్, మహమ్మద్ ఆరిఫ్, మోహన్ నాయక్, సంగమేశ్వర్ చారి, మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 22.

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి ఎస్ఐఆర్--2026 ప్రక్రియ పురోగతిపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించి అందే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.నవంబర్ 5వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి, నవంబర్ 9న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

హంపోలి గ్రామంలో ఘనంగా ధమ్మ చక్ర పరివర్తన దివస్
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు.

బుద్ధ వందనాలతో మార్మోగిన గ్రామం

కుబీర్ అక్టోబర్ 22 మీడియా టుడే

కుబీర్ మండలంలోని హంపోలి గ్రామంలో ధమ్మ చక్ర పరివర్తన దివస్ కార్యక్రమాన్ని బౌద్ధ సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దత్త రాం పటేల్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌరే దిలీప్ కుమార్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. గౌతమ బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాల ముందు కొవ్వొత్తులు వెలిగించి, పూలు సమర్పించారు. బౌద్ధ సంప్రదాయాలను అనుసరిస్తూ బుద్ధ వందనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు తెల్లటి దుస్తులు ధరించి పాల్గొన్నారు. గౌతమ బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితాలు, బోధనలు, ఆశయాలను ప్రతిబింబించే మరాఠీ పాటలను ఆలపించారు. బుద్ధుని శాంతి మార్గం, సమానత్వం, సోదరభావం, అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ సందేశాలను స్మరించుకున్నారు .ధమ్మ చక్ర పరివర్తన దివస్ సందర్భంగా గ్రామంలో బౌద్ధ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. బుద్ధుడు చూపిన అహింసా మార్గం,



సమానత్వ భావనలను ప్రజల్లో విస్తరించడంతో పాటు, అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు.

దేగాం గ్రామంలో నీటి పొదుపునకు కీలక నిర్ణయం
ఇకపై రోజుకు రెండు పూటలే నీటి సరఫరా!
- భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ చర్యలు
- అవసరమైనంత నీటినే వినియోగించుకోవాలని సర్పంచ్ నీరం సుష్మా రెడ్డి పిలుపు.



భైంసా అక్టోబర్ 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో నీటి పొదుపునకు దేగాం గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు గ్రామంలో ఏర్పాటు చేసిన బోర్ల ద్వారా 24 గంటల పాటు నీటి సరఫరా అందుబాటులో ఉండగా, ప్రస్తుతం నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ఇకపై రోజుకు రెండు పూటలు మాత్రమే నీటిని సరఫరా చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ నీరం సుష్మా రెడ్డి వెల్లడించారు.ముధోల్ నియోజకవర్గ పరిధిలోని భైంసా మండలం దేగాం గ్రామంలో గతంలో బోర్ల ద్వారా నిరంతరంగా నీటి సరఫరా జరిగేది. అయితే, ఈ ఏడాది వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో గ్రామంలోని చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదు. మరోవైపు భూగర్భ జలాల మట్టం తగ్గుతుండటంతో భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.గ్రామంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సర్పంచ్ నీరం సుష్మా రెడ్డి సూచనల మేరకు గ్రామ పంచాయతీ నీటి సరఫరా వేళల్లో మార్పులు చేపట్టింది. ఇకపై ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నీటిని సరఫరా చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గతంలో 24 గంటల పాటు అందుబాటులో ఉన్న నీటి సరఫరాను పరిమిత సమయానికి కుదించడం ద్వారా నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజల సహకారం అవసరం వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు. నీటిని అవసరానికి మించి వినియోగించకుండా, వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం నీటిని పొదుపు చేయడం ద్వారా రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఇంట్లోనూ నీటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలని, కుళాయిల ద్వారా వచ్చే నీటిని వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.నీటి సంరక్షణ అనేది ఒక్క గ్రామ పంచాయతీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో నీటి కొరత ఏర్పడకుండా ఉండాలంటే ప్రజలందరూ సహకరించాలని, నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

భూగర్భ జలాల పరిరక్షణకు వాల్టా చట్టం కఠిన అమలు
- యాసంగిలో వరికి స్వస్తి... ఆరుతడి పంటలే శ్రేయస్కరం

నారాయణపేట, అక్టోబర్ 22, మీడియా టుడే ప్రతినిధి:

అనుమతి లేని బోర్లపై క్రిమినల్ కేసులు, రిగ్గుల జప్తు జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక హెచ్చరికజిల్లాలో వర్షపాత లోటు, ఎల్-నినో ప్రభావం కారణంగా భూగర్భ జల మట్టాలు తీవ్రంగా పడిపోయాయని, ఈ నేపథ్యంలో వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జలాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక స్పష్టం చేశారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా వ్యాప్తంగా వాల్టా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.?ప్రకటనలోని ముఖ్య?ఆరుతడి పంటలే వేయాలి:జిల్లాలో సుమారు 40% వర్షపాత లోటు నమోదు కావడం, ఎల్-నినో ప్రభావం వల్ల నీటి నిల్వలు క్షీణించాయి. కాబట్టి ఈ యాసంగి (రబీ) సీజన్‌లో రైతులు వరి సాగును పూర్తిగా నిలిపివేసి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలనే సాగు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.?ముందస్తు అనుమతి తప్పనిసరి వాల్టా అథారిటీ (తహశీల్దార్) మరియు భూగర్భ జల శాఖ నుంచి ముందస్తు అనుమతి (చీజ) లేకుండా బోర్లు తవ్వడం చట్టరీత్యా నేరం. జిల్లా భూగర్భజల శాఖ ఇచ్చే సాంకేతిక నివేదిక ఆధారంగానే బోర్ల తవ్వకానికి అనుమతులు ఉంటాయి.?250 మీటర్ల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు గాను, రక్షిత మంచినీటి వనరులకు 250 మీటర్ల పరిధిలో కొత్తగా బోర్లు తవ్వడాన్ని వాల్టా నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధించారు.?కఠిన చర్యలు -- రిగ్గుల జప్తుఅక్రమ బోరు తవ్వకాలపై తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే, ?అక్రమంగా తవ్వే బోర్ రిగ్గులను జప్తు చేస్తారు.?సంబంధిత విద్యుత్ కనెక్షన్‌ను రద్దు చేస్తారు.?ఉల్లంఘనులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు భారీ పర్యావరణ నష్టపరిహార రుసుము (జుజజ) వసూలు చేస్తారు.?సమాచారం / ఫిర్యాదుల కొరకు:



బోర్ల తవ్వకాల అనుమతులు, సాంకేతిక సలహాలు పొందడానికి లేదా అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేయడానికి జిల్లా భూగర్భజల శాఖ అధికారి కార్యాలయం, నారాయణపేట ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం
మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్ కుమార్



చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 22 :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు .గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం: బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

నూతన ద్విచక్ర వాహనాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, అక్టోబర్ 22(మీడియా టుడే ప్రతినిధి)

దసరా పండుగ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు అల్లూరి రామరాజు నూతన ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా నూతన వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపి ప్రారంభించి, అల్లూరి రామరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నూతన వాహనంపై చేసే ప్రతి ప్రయాణం సురక్షితంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



కేటీఆర్, హరీష్‌రావులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన గుర్రపు మచ్చేందర్

నారాయణఖేడ్ నియోజకవర్గ సమస్యలపై నేతలతో చర్చ

నారాయణఖేడ్, అక్టోబర్ 22:



టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులను హైదరాబాద్‌లో ఎన్నారై జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు, ఇతర అంశాలపై వారితో చర్చించినట్లు గుర్రపు మచ్చేందర్ తెలిపారు. విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

దసరా సందర్భంగా కేటీఆర్‌ను కలిసిన చింతల వెంకటేశ్వరరెడ్డి బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 22/మీడియా టుడే:



దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వరరెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు పరస్పరం చర్చించినట్లు తెలిపారు.

శిరిడి సాయి నూతన కమిటీ ఎన్నిక

- కమిటీని అభినందించిన గట్టు నారాయణ గురూజీ

మంథని, అక్టోబర్ 22 (మీడియా టుడే):



మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నూతన కమిటీని నియమించారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షురాలుగా మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పనకంటి మురళీధర్ రావు, కోశాధికారిగా మహావాది సతీష్ కుమార్, భజన మండలి కన్వీనర్ గా సిద్ధాంత లక్ష్మి శ్రీనివాస్, కో కన్వీనర్ గా పద్మజా పురుషోత్తమరావు, సేవా కన్వీనర్ గా శ్యామల రమేష్, వడ్లకొండ సత్యనారాయణ, ప్రచార కన్వీనర్ గా కడియాల రాజన్న, భువనగిరి రమేష్, ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులుగా సజ్జనపు శ్యాం, సాయిని కృష్ణమూర్తి నియమించినట్లు ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, సదన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అభినందించారు.

బీ.సీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాదు అక్టోబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి):

జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న బీ.సీ స్టడీ సర్కిల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం సందర్శించారు. ఇది అద్దె భవనంలో కొనసాగుతుండడంతో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. స్టడీ సర్కిల్ లో ఎంతమంది శిక్షణ పొందుతున్నారు, వారికి ఎలాంటి శిక్షణ అందిస్తున్నారు, ఎంతమందికి ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి, దీని నిర్వహణకు ప్రతీ నెల ఎంత మొత్తం వ్యయం అవుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ కు శాశ్వత ప్రాతిపదికన రూ. 3.65 కోట్లను వెచ్చిస్తూ పక్కా భవనం నిర్మాణం కోసం గంగాస్తాన్ లో 2016 లోనే శంకుస్థాపన చేసినప్పటికీ న్యాయపరమైన సమస్య కారణంగా పనులు చేపట్టలేకపోతున్నారని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి గంగాస్తాన్ లో బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని సైతం సందర్శించి పరిశీలించారు. న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

అలుగునూర్ బ్రిడ్జి పై పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

మన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సిద్ధి సంపత్ ముదిరాజ్



చైతన్యపురి ప్రతినిధి : మీడియా టుడే న్యూస్ , అక్టోబర్ 22 :

కరీంనగర్ జిల్లాలో గురువారం పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకలు కరీంనగర్ జిల్లా మన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సిద్ధి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలుగునూర్ బ్రిడ్జి వద్ద గురువారం ఉదయం పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కొరకు సిద్ధి సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధి సంపత్ ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో అలుగునూర్ బ్రిడ్జిపై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సాయన్న సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి బోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు గూడెల్లి మల్లేశం ముదిరాజ్ , చిక్కుడు రాజయ్య ముదిరాజ్ , కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ , నిమ్మల కిషన్ ముదిరాజ్ , ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికపై వివాదం!

వ్యక్తిగత పెత్తనం వద్దు ప్రజాస్వామ్యమే ముద్దు

కాలనీవాసులకు తెలియకుండా కొత్త కమిటీ ఎలా ఏర్పాటు చేస్తారు?

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి : కాలనీవాసుల డిమాండ్

కాలనీ సంఘం అందరిదీ నిర్ణయాలు కూడా అందరివే కావాలి

హైదరాబాద్ (మీడియా టుడే):

వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక వ్యవహారం కాలనీలో వివాదానికి దారితీస్తోంది. కాలనీవాసులందరికీ ముందస్తు సమాచారం ఇచ్చి, పెద్దలు, కోర్ కమిటీ సభ్యులు, కాలనీవాసుల సమక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.గత ఏప్రిల్ 28న పెద్దల సమక్షంలో జరిగిన చర్చల్లో భాగంగా, ప్రస్తుత కమిటీని అక్టోబర్ నెలలో రద్దు చేసి, అక్టోబర్ 30, 2026న కాలనీవాసులందరి ఆమోదంతో నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఏకాభిప్రాయం కుదిరినట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. అయితే, ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం అక్టోబర్ 29తో ముగియనున్న నేపథ్యంలో, కాలనీవాసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అందరితో చర్చించకుండా కొత్త కమిటీ పేర్లను తెరపైకి తీసుకురావడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలు వద్దు!వెల్ఫేర్ అసోసియేషన్ అనేది ఏ ఒక్కరి వ్యక్తిగత సంస్థ కాదని, మొత్తం కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం ఏర్పడిన సంఘమని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు. కమిటీ ఎంపికలో కొందరి వ్యక్తిగత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రతి కాలనీవాసికి సమాచారం అందించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. పారదర్శకమైన విధానంలో అందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేనే రాజు నేనే మంత్రి ధోరణికి స్వస్తి పలకాలి!

కాలనీ సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు కొందరి ఇష్టానుసారంగా కాకుండా, అందరి భాగస్వామ్యంతో జరగాలని కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు. ఎవరి ఆధిపత్యానికో, వ్యక్తిగత ప్రయోజనాలకో సంఘం వేదిక కాకూడదని, కాలనీవాసుల ఐక్యతను దెబ్బతీసే ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకూడదని పేర్కొంటున్నారు. ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు.

238 రోజుల్లో పాలనపై ప్రత్యేక ముద్ర

- క్షేత్రస్థాయి తనిఖీలు.. ప్రజా సమస్యలపై దృష్టి

- ఆర్టీఐ అమలులో రాష్ట్రస్థాయి అవార్డు.. వైద్యం, విద్య, భద్రాచలం అభివృద్ధిపై పర్యవేక్షణ

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22(మీడియా టుడే):

ప్రభుత్వ శాఖల పనితీరు పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతిపై దృష్టి సారిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ తన పాలనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఫిబ్రవరి 26న బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అక్టోబర్ 22 నాటికి 238 రోజులు పూర్తయ్యాయి. ఈ కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు, ప్రజావాణి అర్జీలు, భూసమస్యలు, విపత్తుల నిర్వహణ, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి వంటి అంశాలు ఆయన కార్యాచరణలో ప్రధానంగా నిలిచాయి.

వైద్యం, విద్యపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ

ప్రభుత్వ ఆసుపత్రులు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను పరిశీలిస్తున్నారు. లోపాలు గుర్తించిన సందర్భాల్లో వాటిని సరిదిద్దాలని అధికారులను ఆదేశించడంతో పాటు, నిర్లక్ష్యంపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ప్రభుత్వ సేవల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం.

ప్రజావాణి, భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజావాణికి వచ్చే అర్జీలను సంబంధిత శాఖలు నిబంధనల ప్రకారం సకాలంలో పరిష్కరించేలా కలెక్టర్ దృష్టి సారిస్తున్నారు. భూసర్వేలు, రెవెన్యూ వివాదాలు, రెవెన్యూ--అటవీ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయానికి ప్రాధాన్యమిస్తున్నారు. అయితే ఈ చర్యల ఫలితాలను అంచనా వేయడానికి పరిష్కారమైన అర్జీలు, పెండింగ్‌లో ఉన్న కేసుల గణాంకాలు కీలకం కానున్నాయి.

ఆర్టీఐ అమలులో రాష్ట్రస్థాయి అవార్డు

సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరుకు కలెక్టర్ అంకిత్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. అక్టోబర్ 9న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా పురస్కారాన్ని స్వీకరించారు. ఈ గుర్తింపు జిల్లాలో పారదర్శకత, జవాబుదారీతనానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది.

రామాలయ పనులు, వరదల నిర్వహణపై దృష్టి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో



సమన్వయం చేస్తూ కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కీలకంగా మారింది. గోదావరి వరదల సమయంలో ముంపు ప్రాంతాల ప్రజల భద్రత, సహాయక చర్యలు, శాఖల మధ్య సమన్వయం కూడా జిల్లా యంత్రాంగానికి ముఖ్యమైన బాధ్యతలుగా ఉన్నాయి.

ఆదేశాల నుంచి ఫలితాల వరకు.. కీలకమైన తదుపరి దశ

కలెక్టర్ అంకిత్ పాలనా ప్రస్థానంలో క్షేత్రస్థాయి తనిఖీలు, అధికారులకు ఆదేశాలు, ప్రజా సమస్యలపై స్పందన ప్రధానంగా కనిపిస్తున్నాయి. అయితే పాలనా పనితీరుకు అసలైన కొలమానం పరిష్కారమైన ప్రజా సమస్యలు, మెరుగుపడిన ప్రభుత్వ సేవలు, పూర్తయిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందిన ప్రయోజనాలే. ఈ అంశాలకు సంబంధించిన గణాంకాలు, పురోగతి వివరాలు అందుబాటులోకి వస్తే 238 రోజుల పాలనా ప్రస్థానంపై మరింత సమగ్ర అంచనా వేయవచ్చు.

రావణాసురుడి ప్రతిమపై మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ ప్రతిరూపాల ఘటనపై విచారణ జరపాలి

గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

కొత్తగూడెంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రతిరూపాలను రావణాసురుడి ప్రతిమపై ఉంచినట్లు వచ్చిన వార్తలపై బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు, నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే అవి చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల ప్రతిరూపాలను నిరసన కార్యక్రమంలో ఉపయోగించిన తీరుపై తమ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని తెలిపారు.ఘటనకు సంబంధించిన ఫొటోలు,వీడియోలు,ఇతర ఆధారాలను పరిశీలించి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి పాత్రపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను కోరినట్లు వెల్లడించారు. చట్టవిరుద్ధమైన చర్యలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవం,చట్టంపై విశ్వాసం ప్రతి ఒక్కరికీ ఉండాలని రవికుమార్ పేర్కొన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బిల్లా రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, అడెపు రమేష్, ములక సత్యం, గీసుగొండ బీజేవైఎం అధ్యక్షుడు సల్లా శ్రావణ్, ఐలోని నరేందర్,కందుల రవి వర్మ,15వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు దొమ్మటి రాజ్‌కుమార్, 16వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు కందుకూరి విజయ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతాంగానికి సాగునీరు, నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలి

క్రాప్ హాలిడే ప్రకటిస్తే ఎకరాకు ?50 వేల నష్టపరిహారం చెల్లించాలి!

తీర్మానాలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ సంపూర్ణ మద్దతు, ఏకగ్రీవ ఆమోదం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాదు అక్టోబర్ 22 (మీడియా టుడే ప్రతినిధి):

ఇందూర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ , ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గోపిడి ప్రవంతి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలోని తాగు, సాగునీటి సమస్యలు, రైతాంగ ఇబ్బందులు , ప్రజా సమస్యలపై బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి తీర్మానాలను ప్రవేశపెట్టగా, వాటికి ఇందూర్ ఎంపీ ధర్మపురి అర్వింద్తో పాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ప్రవేశపెట్టిన ప్రధాన తీర్మానాలుఎల్-నినో ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా సాగునీరు అందక రైతులు వేసిన పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయి. అన్నదాతలను ఆదుకునేందుకు వ్యవసాయానికి రోజుకు కనీసం 8 గంటల పాటు నిరంతర, నాణ్యమైన త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలి. కరెంట్ కోతలు, లో-వోల్టేజీ సమస్యలను పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతాం,ఎల్-నినో ప్రభావం వల్ల నీటి కొరతను సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైనా 'క్రాప్ హాలిడే' ప్రకటిస్తే, రైతులకు ఎకరాకు ?50,000 చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలి.ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మాధవ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (=నాదీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 27వ తేదీ (మంగళవారం) నాడు పెద్ద ఎత్తున 'దీక్ష' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ దీక్షలో జిల్లా ప్రజలు, పార్టీ



శ్రేణులు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న, భారత్ రెడ్డి, పొతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గోల్ల లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, బంటు రాము, నక్క రాజేశ్వర్, బద్దం కిషన్, జిల్లా పదాధికారులు, మోర్చ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సమష్టిగా కృషి చేయాలి

-మంత్రి పొన్నం ప్రభాకర్



విద్యానగర్ ప్రతినిధి : మీడియా టుడే న్యూస్, అక్టోబర్ 22 :

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.నాంపల్లిలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. హైదరాబాద్ పరిధిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పార్టీకి ఎంతో రాజకీయ ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా భవిష్యత్తులో హైదరాబాద్ పరిధిలో జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించ కునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుల సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసినట్లు తెలిపారు.అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.నవంబర్ 6వ లోపు అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పండుగలు ముగిసిన నేపథ్యంలో మరుసటి రోజు నుంచే పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి కార్యాచరణ చేపట్టాలని సూచించారు.హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల్లో బూత్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు తదితర అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించి, పీసీసీ నాయకులతో కలిసి రోజువారీగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, మంత్రి అజారుద్దీన్ తదితర నాయకులు క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు .తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాలను పట్టభద్రులకు వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పార్టీకి మద్దతు కూడగట్టాలని నాయకులకు సూచించారు.

కల్వకుర్తిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

-ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 22

కల్వకుర్తి తాలూకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి తేదీ 22/10/2026 అలాగే 10/12/2026 వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి కల్వకుర్తి తాలుక ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడు. బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ మరియు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు బాల్ చందర్ ముదిరాజ్.ముదిరాజ్ సంగం తాలూకా నాయకులు నాయకులు పుట్ట శేఖర్.ఎముక జంగయ్య.కొల్లూరు శ్రీధర్.అనంత శేఖర్.పుస్తకాల రాహుల్.పుట్ట వెంకటయ్య.కుంభం భీమయ్య.గుడి శ్రీనివాసులు.కుంభం సురేష్.వనం వీరస్వామి.కృష్ణ గౌడ్.తాళ్ల పండు గౌడు.ఎండి రుక్మాదిన్.యంగంపల్లి రామస్వామి.గాదముని సురేందర్ గౌడ్.శేఖర్ ముదిరాజ్.యాదయ్య ముదిరాజ్.జిల్లెల్ల జంగయ్య ముదిరాజ్.రాము ముదిరాజ్.మొగులాన్ ముదిరాజ్.తల సురేష్ గౌడ్.భాస్కర్ గౌడ్.బచ్చలకూర శ్రీశైలం.టైలర్ సురేష్ గౌడ్.పీట్ల చెన్నయ్య.శ్రీకాంత్ ముదిరాజ్.వెంకటేష్ ముదిరాజ్.శ్రీకాంత్ ముదిరాజ్.కుమ్మ గోని పాండు గౌడ్.గారెల సత్యం ముదిరాజ్. మరియు తదితరులు పాల్గొన్నారు

85 రోజులు గడిచినా 18 ఆర్టీఐ దరఖాస్తులకు సమాచారం ఏది

డీఆర్‌డీఏ నిధులు, ఐదేళ్ల ఆడిట్ నివేదికలు వెల్లడించాలి



కాట కుమారస్వామి

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వరంగల్ జిల్లా డీఆర్‌డీఏ/సెర్ప్ పరిధిలో ప్రభుత్వ నిధులు, స్వయం సహాయక సంఘాలకు అందించిన ఆర్థిక సహాయం,స్త్రీనిధి రుణాలు,ఆడిట్ నివేదికల వివరాల కోసం సమర్పించిన 18 ఆర్టీఐ దరఖాస్తులకు 85 రోజులు గడిచినా పూర్తి సమాచారం అందలేదని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాటా కుమారస్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి సెర్ప్ కార్యాలయానికి మరో ఆర్టీఐ దరఖాస్తు పంపినట్లు వెల్లడించారు.ప్రభుత్వ నిధుల మంజూరు, విడుదల,ఖర్చులు, గత ఐదేళ్ల ఆడిట్ నివేదికలు, ఆడిట్ అభ్యంతరాలు, పెండింగ్ దరఖాస్తుల స్థితి, బాధ్యులైన అధికారుల వివరాలను వెల్లడించాలని కోరారు.ఆర్టీఐ చట్టం ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం అందకపోతే ప్రథమ అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని పేర్కొంటూ, ప్రజాధనం వినియోగంపై పారదర్శకత పాటించాలని, పెండింగ్ దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే అందించాలని అధికారులను డిమాండ్ చేశారు.

విజేతలుగా నిలిచిన డీవీఎంసీసి నడిగూడెం క్రికెట్ జట్టు

నడిగూడెం, అక్టోబర్ 22. మీడియా టుడే;



నడిగూడెం మండలంలో నిర్వహించిన ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్-2026లో డివిఎంసిసి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకుంది. ద్వితీయ బహుమతిని ఉమా టీం కోదాడ, తృతీయ బహుమతిని అంబేద్కర్ యూత్ నడిగూడెం జట్లు సాధించాయి. విజేతలకు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి, స్థానిక ఎస్సై తేజస్విని, నారాయణపురం సర్పంచ్ పుష్పావతి నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న బాధితుడికి పరామర్శ.

రూ.8 వేల ఆర్థిక సాయం అందజేత



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 22

కల్వకుర్తి: రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని జీవన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్వకుర్తి నియోజకవర్గంలోని వేపూర్ గ్రామానికి చెందిన శంకర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత అందించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.వేపూర్ గ్రామానికి చెందిన కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ (ఇన్‌చార్జి ఎంపీపీ) గోవర్ధన్ ద్వారా శంకర్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని జీవన్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న శంకర్‌ను పరామర్శించారు. ఆయన కుమార్తె భూమిక, కుమారుడితో మాట్లాడి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదం కారణంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 8,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఎలాంటి ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం మానవతా దృక్పథంతో కూడిన బాధ్యత అని చాటిచెప్పారు. ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంత ఊరటనిచ్చింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు గోవర్ధన్ , అనిల్ కుమార్ (హైజాక్), గోపి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం

వట్టిపల్లి శివాలయం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ముగింపు



జగదేవ్‌పూర్ అక్టోబర్ 22, (మీడియా టుడే):

జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామ శివాలయ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా విజయవాడలోని పవిత్ర కృష్ణా నదిలో అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

మీడియా పట్ల ఆ విధంగా వివరించడానికి కారణం ఏంటిది!!

సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అలసత్వం వహించారా!!

ఇల్లందు, అక్షిత మీడియా

;-దక్షిణ మైసూర్ గా పేరు ఉన్నటువంటి ఇల్లందు ప్రాంతంలో నిర్వహించే దసరా ఉత్సవాలలో భాగంగా గత అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి దసరా ఉత్సవాలలో మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులకు ఆహ్వానించడం వారికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం అ నవాహితీ వస్తున్నప్పటికీ కానీ దానికి భిన్నంగా దసరా వేడుకలలో మీడియాపై అంశాలు విధించడం వారు వెళ్లేటప్పుడు పోలీస్, ప్రైవేటు బౌన్సర్లతో ఆపటం అదే కాకుండా వారు ఆంక్షలు విధించిన దాంట్లో మీడియా ప్రతినిధి మాత్రమే వెళ్ళాలి వారి కుటుంబ సభ్యులు వెళ్లడానికి లేదు అని ఆపడం అనేది అది ఎంతవరకు సమంజసం అని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి!! ప్రజాధనంతో నిర్వహించేటటువంటి ఇల్లెందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జమ్మి వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించినప్పుడు ప్రజాధనంతో నిర్వహించే కార్యక్రమంలో మీడియాపై ఆంక్షలు విధించడం వారికి ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం అదే కాకుండా ముఖ్యమైన విషయం ఏంది అని అంటే మీడియాకు సంబంధించినటువంటి శాఖ మంత్రివర్యులు వచ్చినప్పుడు కూడా మీడియాపై ఆంక్షలు విధించడం అనేది మీడియా హక్కులను ఉల్లంఘించడం కాదా అన్న విమర్శలు సైతం ఆ నోట ఈ నోట వినిపిస్తున్నాయి!! ప్రజాధనంతో ఏర్పాటు చేసినటువంటి ప్రైవేటు బౌన్సర్లతో అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది వ్యక్తులు, వారి యొక్క కుటుంబ సభ్యులకి సెక్యూరిటీ ఏర్పాటు చేయటం వారిని వివిఐపి గ్యాలరీలకు తీసుకువెళ్లడానికి ప్రైవేట్ బౌన్సర్లతో సకల మర్యాదలు ఏర్పాటు చేయడం ఇది ప్రజాధనమా లేక అధికార పార్టీ నాయకులు యొక్క సొంత ధనమా అన్న విమర్శ సైతం ఆ నోట ఈ నోట వినిపిస్తుంది, ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గమనేది ఒకప్పుడు కమ్యూనిస్టులు కంచుకోటగా ఉన్న పరిస్థితి మనందరికీ తెలిసిన విషయమే ఈ ప్రాంతానికి సంబంధించిన కొంతమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఇతర పార్టీలకు సంబంధించిన నాయకులు సైతం వారు స్టేజి వద్దకు వెళ్లడానికి కానీ ఆ ప్రాంతంలో నిలబడటానికి కూడా అవకాశం ఇవ్వకుండా పోలీస్, ప్రైవేట్ బౌన్సర్లతో వారిని పంపించడం వారు సైతం అసహనం కూడా వ్యక్తం చేసిన పరిస్థితి కూడా జరిగినటువంటి జమ్మి వేడుకలలో కనిపించాయి, అధికార పార్టీ నాయకులకి ఇచ్చినటువంటి ప్రాధాన్యత మాజీ ప్రజాప్రతినిధులకి ఇవ్వకపోవడం మీడియాకి ఆంక్షలు విధించడం ఇది ఎంతవరకు కరెక్ట్ అయిన పద్ధతి అని మాజీ ప్రజా ప్రతినిధి ఈ ప్రాంతానికి సంబంధించిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కొంతమంది కూడా మాట్లాడిన పరిస్థితి, కాంగ్రెస్ మిత్రపక్షమైనటువంటి పార్టీలకు సైతం పాసులు అందకపోవటం వారిని కూడా దసరా ఉత్సవ్ ప్రాంతంలో అనేక ఇబ్బందులకు గురి అవ్వటం మా పార్టీలో అంతర్గతంగా దీనిపై చర్చించుకుంటూ అని కూడా మాట్లాడుతున్నట్టు సైతం వినిపిస్తున్నాయి!! కొంతమంది అధికార పార్టీకి సంబంధించినటువంటి కౌన్సిలర్లు మొన్న జరిగినటువంటి సద్దుల బతుకమ్మ వేడుకల్లో సైతం కనిపించకపోవడం జరిగినటువంటి దసరా ఉత్సవాలలో కూడా వారికి సంబంధించిన వ్యక్తులకి పాసులు ఇవ్వడంలో కూడా నిరుత్సాహం కలిగించే విధంగా చేశారు, అదే కాకుండా కొంతమంది కౌన్సిలర్లకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే విధంగా వారి యొక్క విధానం నడుస్తుంది అని బహిరంగంగా విమర్శించకపోయినప్పటికీ అంతర్గతంగా వారికి సాన్నిత్యమున్న వ్యక్తులతో మాట్లాడుతున్న పరిస్థితులు కూడా ఇల్లెందు పట్టణంలో వినిపిస్తున్నాయి, అదే కాకుండా ఇల్లందు పట్టణానికి సంబంధించినటువంటి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి నటువంటి 13వ వార్డు కౌన్సిలర్ తాను, తాను మిత్ర బృందం ద్వారా దసరా ఉత్సవ వేడుకలు డాన్స్ ప్రదర్శన చేయాలని వారు అన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది వ్యక్తుల యొక్క ప్రోత్బలంతో వారిని ప్రదర్శనకి అవకాశం కల్పించకపోవడంతో వేడుకలకు సైతం పాల్గొనక పోవడం అదే కాకుండా దీనిపై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి ప్రోటోకాల్ ప్రకారం స్థానికంగా ఉన్నటువంటి కళాకారులకు అవకాశం కల్పించకపోవడంతో వారు నిరుత్సాహానికి లోన అయ్యే పరిస్థితులు కూడా కనిపిస్తాయి కాబట్టి లక్షల రూపాయలు వెచ్చించి బయట నుంచి తీసుకొచ్చిన కళాకారులను ఇచ్చిన ప్రాధాన్యత స్థానిక కళాకారులు ఉచితంగా నిత్య ప్రదర్శనలు ఇస్తామన్న అవకాశం కల్పించకపోవడం వెనక ఆంతరమేంటిది అని సైతం 13 వార్డ్ కౌన్సిలర్ దండు సారయ్య సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితులు కూడా పత్రికా పరంగా కానీ వివిధ సోషల్ మీడియాకు సంబంధించిన ఛానల్ లో కానీ వ్యక్తపరచిన పరిస్థితులు కానీ మనం చూసాం!! అసలు ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో జరిగినటువంటి ఉత్సవ వేడుకలలో మీడియా పైన వివిధ రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుల పైన వ్యవహరించిన తీరుపై అధికార పార్టీపై ఇల్లందు పట్టణంలో ఉన్నటువంటి ప్రజలు సైతం విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితులు కూడా మనం చూస్తున్నాం!! వేడుకలకు పాల్గొన్నటువంటి భక్తులకు, ప్రజానీకానికి ఏర్పాట్లు చేయడంలో కూడా నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేసిన పరిస్థితి కూడా దసరా ఉత్సవ వేడుకలలో జరిగిన పరిస్థితి కనీసం ప్రజలకు ఏర్పాటు చేయాల్సినటువంటి మంచినీటి వసతుల వద్ద కూడా ఎటువంటి శుభ్రత పాటించకపోవడం మంచినీరు తాగటానికి వచ్చిన వ్యక్తులు కూడా అక్కడున్న పరిస్థితుల్లో చూసి కనీసం మంచినీరు కూడా తీసుకోకుండా వెళ్లిపోయిన పరిస్థితి కూడా జమ్మి వేడుకల్లో కనిపించింది అని సైతం ప్రజలు మీడియా మిత్రుల వద్ద మాట్లాడిన పరిస్థితి, దీనిపై స్పందించాల్సినటువంటి స్థానిక ఎమ్మెల్యే కూడా దీనిపై మాట్లాడకపోవడం అదే కాకుండా మీడియాపై ఆంక్షలు విధించి కొంతమంది మీడియా మిత్రులు వారికి సంబంధించిన కుటుంబీకులని ఉత్సవాల వద్దకు వెళ్లకుండా ఆపుతున్నప్పుడు కూడా అక్కడే ఉన్నటువంటి ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం వెనక అంతర్గతంగా అధికార పార్టీలో ఉన్నటువంటి ఒక వర్గం వారు చెప్పిన విధంగానే పనిచేస్తున్నారా? అందుకనే వారికి సంబంధించినటువంటి వ్యక్తులకు ఇచ్చిన ప్రాధాన్యత మిగతా వ్యక్తులకి మిగతా పార్టీకి సంబంధించిన నాయకులకు మీడియా మిత్రులకు ఇవ్వకపోవడం ప్రధాన కారణమా అన్న విమర్శ సైతం వినిపిస్తున్నాయి ఇకనైనా ఇలాంటి విధానాలు జరగకుండా మీడియా స్వేచ్ఛని భంగం కలిగించే విధంగా ఎవరు ప్రయత్నించకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని సైతం మీడియా మిత్రులకు మద్దతుగా నిలుస్తున్నటువంటి ఇల్లందు పట్టణానికి సంబంధించినటువంటి నాయకులు ప్రజానీకం స్థానిక ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

-విగ్రహ ఏర్పాటు కోసం ఘనంగా భూమి పూజ

గజ్వేల్ అక్టోబర్ 22మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా పండుగ సాయన్నకు నివాళులర్పించిన అనంతరం, ఆయన విగ్రహ ఏర్పాటులో భాగంగా భూమి పూజ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ ముదిరాజ్, సంఘం అధ్యక్షుడు కాటు జయరాములు, టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి మాట్లాడుతూ, పండుగ సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ ఆయన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆయన విగ్రహ ఏర్పాటు ద్వారా ఆయన చరిత్రను, స్ఫూర్తిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని తెలిపారు. జయంతి వేడుకలు, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకారం సత్తయ్య టీచర్, కదుల్ల ఎల్లేశం, కదుల రమేష్, కదుల దేవేందర్, కదుల రామరాజు, కదల వెంకటయ్య, బోయిని యాదయ్య, శ్రీరామ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ పూదరి రాజలింగం శ్రీరామ్ మందుల కృష్ణ, తలారి రాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ల మధు, ఎల్ల నారాయణ, శ్రీరామ్ శ్రీనివాస్, కదుల జగతి, కాటు కళ్యాణ్, కాటు ఐలయ్య, శ్రీరామ్ యాదగిరి, అంతన్నగారి ఆంజనేయులు కదుల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి గ్రామ సభలో రసా బస

మర్కుక్ ,అక్టోబర్ 22, మీడియా టుడే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవెల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూ రి సర్వే గురించి గ్రామ సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ సరితా , ఆర్ ఐ బాలయ్య, స్థానిక ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, జిల్లా ఏడీ మరియు సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మార్వో మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం చేసినటువంటి సర్వే లో తప్పులు జరగడం వలన వాటిని సవరించి కొత్తగా ప్రతి రైతు యొక్క భూమిని కొలిసి వారికి ఒక ఎల్ పి ఓ నెంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సర్వే వలన రైతులకు తమ యొక్క భూమి హద్దులను మరియు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు రైతులు ఎలాంటి అపోహలకు గురికా వద్దన్నారు. కొంతమంది స్థానిక రైతులు మా భూములను 22 ఏ లో చేర్చడం జరుగుతుంది మా గ్రామంలో మీరు సర్వే నిర్వహించవద్దన్నారు గత నెల రోజుల క్రితం325 సర్వేనెంబర్ లో సర్వే నిర్వహించారు. దానికి సంబంధించిన వివరాలు ఇంతవరకు వెల్లడించలేదు కావున వాటి వివరాలు తెలియజేయండి అని అడగ్గా 325 సర్వే రిపోర్టు గవర్నమెంట్ కు సబ్మిట్ చేయడం జరిగింది .దానికి సంబంధించి త్వరలోనే మీకు నిజానిజాలు తెలియజేస్తామని చెప్పడం జరిగింది. రైతుల భూమి పట్టాకు ఎక్కువగా ఉండి కబ్జా తక్కువగా ఉంటే మీరు తీసి ఇస్తారా అని రైతులు అడిగిన ప్రశ్నకు ఎమ్మార్వో సమాధానం ఇస్తూ మేము అలా ఎలా చేస్తాము మీ దగ్గర పక్క ఎవిడెన్స్ ఉంటేనే చేస్తాము లేదంటే మేము చేయలేము దానికి సంబంధించి మీరు 60 రోజుల్లో ఆపిల్ చేసుకోవాలి అని చెప్పడం జరిగింది. అందుకు రైతులు అలాగే అయితే సర్వే చేయడం వల్ల రైతులకు మేలు జరిగేది ఏమీ లేదు అని కొద్దిసేపు వాదించడం జరిగింది. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి గానీ అపోహలకు గురి కాకుండా ఉండాలని సూచించడం జరిగింది. సాధ్యమైనంత వరకు మీకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పడంతో ప్రజలు కొంతవరకు సరేనని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి మరియు గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,సుధాకర్ రెడ్డి,కుంట బాలచంద్రం, సలేంద్రం వెంకటయ్య, చింతకాయల స్వామి, ఆవుల కాడికి కిష్టయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టి పరారైన కారు.. అక్కడికక్కడే వ్యక్తి మృతి..

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 22



నిజామాబాద్ నుంచి తిరిగి వస్తున్న కారు, రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన సాయంత్రం 7 గంటల సమయంలో రిలయన్స్ పెట్రోల్ పంప్ సమీపంలో చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. పోచమ్మవాడకు చెందిన కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు నిజామాబాద్ నుంచి తిరిగి వస్తుండగా, రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొట్టింది. అనంతరం కారు ఆపకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది.ఈ ఘటనను గమనించిన ఇస్లాంపుర, అమీనాబాద్‌కు చెందిన యువకులు కారును వెంబడించి మంచినీళ్ల బావి సమీపంలో అడ్డుకున్నారు. కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, వారు మద్యం సేవించినట్లు కనిపించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని కారు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మృతుడి వివరాలు, ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేపట్టి తదుపరి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు



ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై విద్యుత్, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీరు ప్రతి ఒక్కరికీ అత్యంత విలువైన సహజ వనరు అని, రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, సాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.అదేవిధంగా విద్యుత్ వినియోగంలోనూ పొదుపు పాటించాలని, అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించారు. విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా విద్యుత్ డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నీరు, విద్యుత్ పొదుపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి ఆచరించాలని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగానికి ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

సేవలు అందిస్తున్న చేతులకు ప్రసూతి హక్కుల భద్రత ఏది.! ఎన్ హెచ్ ఎం మహిళలు

అందరికీ ఆరోగ్య భద్రత అందించే మాకే ఆరోగ్య భద్రత లేదు..! డాక్టర్ అనురాధ

నారాయణపేట జిల్లా, అక్టోబర్ 22 మీడియా టుడే ప్రతినిధి

వ్యాప్తంగా ఎన్.హెచ్.ఎం (టీఎవీ) కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె బాట పట్టారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి డైరెక్ట్ శాలరీ చెల్లించాలని కోరుతున్నారు.కరోనా మహమ్మారి సమయంలో ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుండి క్షేత్రస్థాయిలో అంకితభావంతో వైద్య సేవలు అందించామని, పీపీఈ కిట్లు ధరించి గంటల తరబడి విధులు నిర్వర్తించడం, టెస్టింగ్‌లు మరియు వ్యాక్సినేషన్‌లో కీలక పాత్ర పోషించడం వంటి అత్యంత క్లిష్టమైన, భయానక పరిస్థితులను వారు ఎదుర్కొన్నామని, ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోయినా, తక్కువ వేతనాలతోనే ప్రాణాంతక వాతావరణంలో సేవలందించి ప్రజల ప్రాణాలను కాపాడిన వారి సేవలను, త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఇప్పటికైనా వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి లేదా వేతనాలు పెంచి తగిన న్యాయం చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, 2022 నుండి రావాల్సిన 5 శాతం ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్‌తో పాటు పెండింగ్ పిఆర్‌సి అరియర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సేవలు అందిస్తున్న చేతులకు ప్రసూతి హక్కుల భద్రత ఏది.! ఎన్ హెచ్ ఎం మహిళల దీనస్థితి : మహిళా సిబ్బందికి క్యాడర్ తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సేవలు మంజూరు చేయాలని, అందరికీ ఈహెచ్ఎస్ (జుహూ) ఆరోగ్య భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వీసులో మరణించిన వారి కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా మరియు కారుణ్య నియామకం చేపట్టి, ప్రతి నెల 5వ తేదీ లోపే వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకు పోరాటం ఆపేది లేదని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ తిరుపతి, డాక్టర్ అనురాధ డాక్టర్ విరోజా, ఏఎన్ఎం సావిత్రమ్మ మరియు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు



ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనంపై చర్యలు తీసుకోవాలి

– మణుగూరు పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు



మణుగూరు, అక్టోబర్ 22(మీడియా టుడే):
విజయదశమి సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో ప్రధాని నరేంద్ర మోడీని రావణాసురుడితో పోలుస్తూ ఆయన ప్రతిమను దహనం చేసిన ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మణుగూరు మండల అధ్యక్షుడు పట్టాభిక్షపతి, పట్టణ అధ్యక్షుడు ఈసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగబాబుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజల ఆదరణ పొందిన ప్రధాని మోడీని రావణాసురుడితో పోలుస్తూ ప్రతిమను దహనం చేయడం అనుచిత చర్య అని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రాజకీయంగా విమర్శలు చేసుకోవడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, జాతీయ నాయకుల పట్ల గౌరవాన్ని పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కామసాని మధుసూదన్, ప్రధాన కార్యదర్శులు బీరా రమేష్, తెలగాని రవిగౌడ్, మాజీ జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నభక్తుల వెంకట్, ఎన్నిక రామచంద్రయ్య, కుంట భద్రయ్య, పోతురాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కోడి రెక్క వెంకన్న మృతి, సిపిఎం పార్టీకి తీరని లోటు

మిర్యాలగూడ, అక్టోబర్ 22 (మీడియా టుడే):



సిపిఎం వేములపల్లి మండల కమిటీ సభ్యులు, శెట్టిపాలెం శాఖ కార్యదర్శి, సీఐటీయూ జిల్లా నాయకులు కామ్రేడ్ కోడి రెక్క వెంకన్న అకాల మరణం పట్ల సిపిఎం పార్టీ వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం అనుక్షణం కష్టపడుతూ, శెట్టిపాలెం గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు వెంకన్న ఎనలేని కృషి చేశారని తెలిపారు. జీవితాంతం మార్క్సిస్టు పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ, ఎన్ని ప్రలోభాలు ఎదురైనా వాటికి లొంగకుండా ఎర్రజెండా ఆశయాల కోసం చివరి వరకు నిలబడిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ కోడి రెక్క వెంకన్న అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంతాపం ప్రకటించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ప్రణీత రెడ్డి, పెంటమల్ల సుకన్య, రెముడాల భిక్షం తదితరులు ఉన్నారు.

కోటలో ఘనంగా దుర్గామాత నవరాత్రుల ముగింపు వేడుకలు

ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
ఖిలా వరంగల్ తూర్పు కోటలోని పోచమ్మ దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల ఆవరణలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో కోయ గిరిజనుల ధింసా నృత్యాలు,డప్పు చప్పుళ్లతో వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాల్లో సందడి చేశారు.ఉత్సవాలకు సహకరించిన మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ దంపతులను కమిటీ సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కిలా వరంగల్ తూర్పు కోట ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండు ఉత్సవ కమిటీల యువజన సభ్యులు,మహిళలు,భవానీ మాలధారులు,భక్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

మీడియా టుడే/ సత్తుపల్లి ఆర్ సి. అక్టోబర్ -22



సత్తుపల్లి పట్టణం 12 వ వార్డు ద్వారకాపూరి కాలనీ రోడ్ నెంబర్ 6 లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బూరుగు లలిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు రాగమయి దయానంద్ మరియు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా .ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, మంత్రివర్యులు పొంగులేటి కి, తుమ్మల కి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్.అనంతరం ద్వారకాపూరి కాలనీ లో ఫోనుగంటి లక్ష్మణ చారి కి హార్ట్ స్టంట్ ఇటీవల వేసిన సందర్భంగా వారిని కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



భూపతిపూర్‌లో చోరీ

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 22:
రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన సిలివేరి సతీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లికి వెళ్లారు. రాత్రి సమయంలో ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి...ఇంట్లో ఉన్న బంగారు ఉంగరం, నగదు వెండి దొంగిలించినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. తొందరగా దొంగలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కంటి సమస్యలు లేని నర్సంపేట నియోజకవర్గమే లక్ష్యం

జనతా ట్రస్ట్ చైర్మన్ రాణా ప్రతాప్ రెడ్డి

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోజనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వృద్ధులకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన శస్త్రచికిత్సలు చేయించడంతో పాటు,కంటి అద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందిస్తామని తెలిపారు.వృద్ధులు తమ రోజువారీ పనులను సులభంగా చేసుకునేలా నియోజకవర్గంలో కంటి సమస్యలను తగ్గించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మల్లయ్య, దుంకదువ్వ రంజిత్, సంగెం శంకర్, మురహరి విజయ్, అచ్చ దయాకర్, ఈదునూరి విజయ్,కందాల చంద్రమౌళి, మేరుగు కుమార్, లక్ష్మీనారాయణ, వీరేంద్రనాథ్,విరమల్ల మహేందర్, మారాటి ఉప్పలయ్య,మేడి సంతోష్,కాటి హరీష్,రాకం రాకేష్,పడిదం హరికృష్ణ తదితరులు, జనతా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ వేదికపై ఈషిత్వ సత్తా.. అంతర్జాతీయ పతకంపై గురి

పాఠశాల స్థాయి నుంచి జాతీయ వేదికల వరకు రైఫిల్ షూటింగ్, ఎన్‌సీసీ, ఫుట్‌బాల్‌లో ప్రతిభ

క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ప్రత్యేక అభినందనలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 22
హైదరాబాద్,వయసు14 ఏళ్లు.. లక్ష్యం మాత్రం ఒలింపిక్స్ వేదికపై భారత జెండానురెపరెపలాడించడమే. హైదరాబాద్‌కు చెందిన యువ రైఫిల్ షూటర్ (రైఫిల్ షూటింగ్ క్రీడాకారిణి) ఈషిత్వ శ్రీ కృష్ణ తేలు క్రీడారంగంలో ప్రతిభ చాటుతూ జాతీయ స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది.మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆమె క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో పాఠశాల స్థాయి పోటీల నుంచి జాతీయ స్థాయి వేదికల వరకు ఎదిగింది." షూటింగ్‌లో అద్భుతప్రదర్శన"ఖైరతాబాద్ ప్రాంతానికి చెందిన తేలు ఈషిత్వ బేగంపేట లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 10వ తరగతి చదువుతోంది. 2023లో రైఫిల్ షూటింగ్ లో అడుగుపెట్టిన ఈషిత్వ స్వల్పకాలంలోనే పలు ప్రతిష్ఠాత్మక పోటీల్లో రాణించింది. 2026లో నిర్వహించిన టీమ్ ఇండియా సెలక్షన్ ట్రయల్స్ (భారత జట్టు ఎంపిక కోసం నిర్వహించే అర్హత పోటీలు) కు ఆమె అర్హత సాధించింది.న్యూఢిల్లీలో జరిగిన మూడో, నాలుగో విడత ఎంపిక పోటీల్లో గ్రూప్-బి (రెండో స్థాయి పోటీ విభాగం)లో వరుసగా 610.0, 610.9 స్కోర్లు సాధించి తన ప్రతిభను చాటుకుంది.భోపాల్‌లో జరిగిన 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ (జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీ)లో 603.9 స్కోరు నమోదు చేసింది. అలాగే సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్ (దక్షిణ ప్రాంత స్థాయి క్రీడా పోటీ) ద్వారా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది ."పతకాలతో ప్రత్యేక గుర్తింపు"12వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్‌షిప్లో రెండు రజత పతకాలు సాధించిన తేలు ఈషిత్వ, సీఐఎస్ఈఈ (భారత పాఠశాల సర్టిఫికెట్ పరీక్షల మండలి) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో స్వర్ణ పతకాలు గెలుచుకుంది. 2026 ఐపీఎస్‌సీ జాతీయ ఛాంపియన్‌షిప్ (జాతీయ స్థాయి షూటింగ్ పోటీ)లో అండర్-17 (17 ఏళ్లలోపు క్రీడాకారుల విభాగం) వ్యక్తిగత, జట్టు విభాగాల్లో రజత పతకాలను సొంతం చేసుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ (రెండో విడత)లో కాంస్య పతకం సాధించింది.షూటింగ్‌తో పాటు ఫుట్‌బాల్, ఎన్‌సీసీలోనూ ప్రతిభ,ఈషిత్వ కేవలం షూటింగ్‌కే పరిమితం కాకుండా ఇతర రంగాల్లోనూ తన ప్రతిభను చాటుతోంది. తెలంగాణ ఫుట్‌బాల్ జట్టులో రాణిస్తున్న ఆమె, ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) -- - జాతీయ క్యాడెట్ దళం)లో సార్జెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది.ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ (ప్రాథమిక స్థాయి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇచ్చే ధ్రువపత్రం)ను డిస్టింక్షన్ (ప్రత్యేక ప్రతిభతో ఉత్తీర్ణత)తో పూర్తి చేసింది. 2025లో న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక థల్ సైనిక్ క్యాంప్ (టీఎస్ సీ సైనిక శిక్షణ, నైపుణ్యాలను ప్రదర్శించే జాతీయ స్థాయి శిబిరం)లో 25 మీటర్ల ఓపెన్ సైట్ రైఫిల్ గ్రూపింగ్ (25 మీటర్ల దూరంలో ప్రత్యేక లక్ష్యసాధన విధానం) విభాగానికి ఎంపికై తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది.క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి అభినందనలుఈషిత్వ సాధిస్తున్న విజయాలను గుర్తించిన తెలంగాణ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆమెను తన నివాసంలో సత్కరించిఅభినందించారు. ఆమె క్రీడా ప్రస్థానం, భవిష్యత్ లక్ష్యాల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాబోయే పోటీలకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నగరంలో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచి, ఈషిత్వ వంటి ప్రతిభావం తులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు.అలాగే రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఈషిత్వను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ పతకమే లక్ష్యం"పేద, మధ్యతరగతికుటుంబాలకు చెందిన బాలికలు సరైన శిక్షణ, క్రమశిక్షణతో ఏ రంగంలోనైనా రాణించగలరని నిరూపించడమే నా ధ్యేయం. నా కుటుంబం, శిక్షకుల ప్రోత్సాహంతో అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించి పతకం సాధించడమే నా లక్ష్యం" అని ఈషిత్వ పేర్కొంది.

పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

డిండి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయాలి.. లక్ష సంతకాల సేకరణకు శ్రీకారం

పండుగ సాయన్న జయంతి సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం ప్రారంభం

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 22
కల్వకుర్తి: పాలమూరు ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, పాలమూరు ప్రయోజనాలకు విఘాతం కలిగించే డిండి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోని కార్యాచరణ సమితి శిబిరం వద్ద నాయకుడు కానుగుల జంగయ్య ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

దశాబ్దాలుగా ఎదురుచూపులు

పాలమూరు ప్రాంత రైతులు దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రాంతానికి న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

ప్రజల అభ్యంతరాలు పరిష్కరించాలి

డిండి ఎత్తిపోతల పథకం వల్ల ప్రభావితమయ్యే గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. ముఖ్యంగా ఎర్రవెల్లి గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రాజెక్టు పనుల్లో ముందుకు వెళ్లకూడదని స్పష్టం చేశారు. ప్రజల జీవనోపాధికి, గ్రామాల భవిష్యత్తుకు, రైతుల ప్రయోజనాలకు నష్టం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లక్ష సంతకాల సేకరణ ద్వారా పాలమూరు ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు తెలియజేయడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సాగునీటి సాధన, రైతులకు న్యాయం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా "పాలమూరు



నీళ్లు.. పాలమూరు రైతుల హక్కు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి.. డిండి ఎత్తిపోతల పథకంపై ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలి" అంటూ నాయకులు నినదించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వీరాస్వామి మాదిగ, ఎర్రవెల్లి ప్రకాష్, పెద్దయ్య గౌడ్, అర్జున్ రెడ్డి, రాజు మాదిగ, రుక్నోద్దీన్, పర్వతాలు గౌడ్‌తో పాటు రైతులు, స్థానిక ప్రజలు పాల్గొని లక్ష సంతకాల ఉద్యమానికి మద్దతు తెలిపారు.

చిగురుమామిడిలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు

సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నంకు ముదిరాజ్ సంఘం కృతజ్ఞతలు



చిగురుమామిడి మండల రిపోర్టర్:
మీడియా టుడే , అక్టోబర్ 22
: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,పేద ప్రజల ఆరాధ్య నాయకుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను చిగురుమామిడి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి రాజేశం ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం,అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను, సమాజానికి చేసిన సేవలను ఈ తరం ప్రజలకు వివరించారు.ముదిరాజ్ బిడ్డ అయిన పండుగ సాయన్నను గుర్తించి, ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముదిరాజ్ సంఘం తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ లు గుళ్ల రజిత రాజు,సన్నీల్ల కవిత వెంకటేష్,అలువాల శంకర్,అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బడుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,గుళ్ల కొమురయ్య,మాజీఎంపీటీసీ మెడబోయిన తిరుపతి,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్,గట్టు శ్రీనివాస్,జక్కుల బాబు,గందె సంతోష్,గూళ్ల బాలయ్య, మామిడి సంపత్, ఏండ్రా నారాయణ,రెడ్డి మల్లయ్య, చిగురుమామిడి కుల పెద్దమనిషి చెరుకు చిన్నసమయ్య,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్,నవాబుపేట కులం పెద్దమనిషి గుళ్ళ కనకయ్య,పెసరి మల్లయ్య, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లేల రమేష్, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గట్టు ప్రశాంత్,పూల లచ్చిరెడ్డి,కవ్వంపల్లి సంజీవ్, కాత తిరుపతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య,ఎనగందుల లక్ష్మణ్,కానవేణి శివకుమార్,తేలు వెంకన్న,వంటకాల సంపత్ రెడ్డి,పీచు మల్లారెడ్డి,నాయకులు సిరవేణి సంపత్,దెంచనోజు చంద్రశేఖర్,తిరుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు బరిగెల సదానందం,చెరుకు రాజయ్య,మల్లం సతీష్,మల్లం అనంతరాములు,బాలయ్య కుమారస్వామి,సదానందం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లెల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జగిత్యాల-మీడియా టుడే-అక్టోబర్ 22:
జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, మోరపల్లి, చలిగల్,పోలాస,బాలపెల్లి తదితర గ్రామాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు అత్యంత కోలాహలంగా,వైభవంగా ముగిశాయి. పూర్వకాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తూ,గ్రామీణ సంస్కృతికి అద్దంపట్టేలా ఈ పండగ వేడుకలు జరిగాయి.ఉదయం నుంచే గ్రామాలలోని ప్రతి ఇల్లు పూల శోభతో కళకళలాడింది.గుమ్మడి, తంగేడు ,గడ్డిపూలు, గులాబీ,చామంతి,బంతి వంటి రంగురంగుల పూలను సేకరించి,అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళకు మహిళలు,యువతులు, చిన్నారులు సరికొత్త సాంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకుని,తమ ఇళ్లలో




తయారుచేసిన బతుకమ్మలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లకు చేరుకోవడంతో వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి.కూడళ్ల వద్ద బతుకమ్మలను వరుసగా ఉంచి,వాటి చుట్టూ మహిళలందరూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు.జానపద బాణీల్లో పాడిన పాటలు ఊరంతా మారుమోగాయి. యువతులు ,మహిళలు తాళాలు వేస్తూ, కోలాటాలు ఆడుతూ ఉత్సా హంగా వేడుకల్లో పాల్గొన్నారు . చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతీ ఒక్కరూ ఈ పండగ సంబరాల్లో పాలుపం చుకున్నారు. పలుచోట్ల ఉత్సాహంగా సాగిన కోలాట నృత్యాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.చివరి ఘట్టంగా సాయంత్రం ప్రదోష వేళ మహిళలందరూ బతుకమ్మలను తమ తలపై ధరించి చెరువులు,కుంటలు,సమీప జలవనరుల వైపు ఊరేగింపుగా బయలుదేరారు. శోభాయాత్రగా సాగిన ఈ ఊరేగింపులో పల్లె వీధులన్నీ పూలవనాలుగా మారాయి. జలవనరుల ఒడ్డున బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,పసుపు, కుంకుమలు సమర్పించారు.అనంతరం నీటిలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.నిమజ్జనం పూర్తి అయిన తర్వాత మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ పండగ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో, అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి .గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జలవనరుల వద్ద విద్యుత్ దీపాల అలంకరణతో పాటు రక్షణ చర్యలు చేపట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక వైభవం వికసించేలా సాగిన ఈ వేడుకల్లో పల్లె ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేశారు.

రాయికల్‌లో బతుకమ్మ సంబరాలు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 22:
రాయికల్ మండలం కిష్టంపేట, అల్లిపూర్, అయోధ్య, రామాజీపేట, మైతాపూర్, ఆలూరు, మూటపెల్లి, కొత్తపేట చింతలూరు, భూపతిపూర్, వస్తాపూర్, రాజ నగర్, కట్కాపూర్, బోర్నపల్లి ఒడ్డెలింగాపూర్ తదితర 22 గ్రామాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఇళ్లలో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజించిన మహిళలు, చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా గునుగు, తంగేడు, బంతి, చేమంతి తదితర రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను చేతబట్టి గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్దకు చేరుకున్నారు. కొత్త దుస్తులు ధరించి, సంప్రదాయ అలంకరణలతో తరలివచ్చిన మహిళలతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. పూలతో పేర్చిన



బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చెరువులు, వాగుల పరిసరాల్లో మహిళలు వలయాకారంలో నిలబడి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంప్రదాయబద్ధంగా ఆడిపాడారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ పాటలతో పల్లె వాతావరణం మార్మోగింది. అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసి, సద్దులను ఒకరికొకరు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.